సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 24 డిసెంబర్ 2023 : పేజీలు 11

# నాగరికత ప్రస్థానంలో రచయితల పాత్ర ప్రశంసనీయం

-వైవి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ చింతల సుధాకర్ -మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్: మానవ నాగరికత ప్రస్తావనంలో రచయితల పుస్తకాల పాత్ర ప్రశంసనీయం అని యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య చింతల సుధాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం కడప జిల్లా పరిషత్ సభా భవనంలో కడప జిల్లా రచయితల మహాసభలో ముఖ్య అతిథులుగా వై వి యూనివర్సిటీ వైట్ ఛాన్సర చింతల సుధాకర్ మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, కళియుగ దైవం

మిగతా 2లో

## ఉల్లాసం, ఉత్సాహభరితంగా
# ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ

-శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి
-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్: ఉల్లాసం వెల్లివిరిసేలా ఉత్సాహభరితంగా ఆడుదాం ఆంధ్ర క్రీడలను నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఈనెల 26 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆడుదాం కార్యక్రమాన్ని పురస్కరించుకుని. శనివారం ఉదయం రాయచోటి పట్టణం బంగ్లా కూడలిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడంద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలలో ఆసక్తి ఉన్నవారందరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని స్వచ్ఛందంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొనవచ్చునన్నారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 విభాగాల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా

మిగతా 2లో

# పారిశ్రామిక ప్రగతి జిల్లాకు మైలురాయి



- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
-మొదటి రోజు జిల్లా పర్యటనలో గోపవరం వద్ద సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమకు ప్రారంభోత్సవం




కలసపాడు మేజర్ న్యూస్ : బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటైన సెంచరీ పరిశ్రమ.. జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారు.శనివారం ఉదయం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్క్ లో నూతనంగా నిర్మించిన సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఉత్పత్తి యూనిట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం లాంజ్ రూమ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సెంచరరీ ప్లై కంపెనీకి సంబంధించినవీడియోను తిలకించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,ఎంపీ అవినాష్ రెడ్డి,బద్వేలు ఎమ్మెల్యే డా.దాసరి సుధ, అడా చైర్మన్ గురుమోహన్, ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ విజయ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి,సెంచూరీ ప్లై వుడ్ ఛైర్మెన్ సజ్జన్ బజంకా,మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్,ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కేశన్ బజంకా,ప్రెసిడెంట్ హిమన్షు,వైస్ ప్రెసిడెంట్ తుషార్ పట్నాయక్,ఎక్జిక్యూటివ్ అసిస్టెంట్ అంకిత్ బంటియా అధికారులు కలెక్టర్ విజయ్ రామరాజు,జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ లు పాల్గొన్నారు.బద్వేలు నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండల పరిధిలో ఏర్పాటైన ఇండస్ట్రియల్ పార్కులో.. అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా రూ.15 లక్షల రాయితీ ధరతో ఏపీఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఏర్పాటయింది. రూ.956.00 కోట్ల మేర పెట్టుబడితో రూపుదిద్దుకున్న ఈ సీపీఎల్ పరిశ్రమలో.. మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డ్ హైప్రెజర్ లామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. కాగా చెక్క పలకలు, అలంకరణ సంబంధ వుడ్షీట్స్

మిగతా 2లో

## ఆర్థిక మాంత్రికుడు పివి నరసింహారావు



వివరాలు 5లో



వివరాలు 4లో

వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

## నిరసనను అడ్డుకున్న పోలీసులు

వివరాలు 7లో





## ఆడుదాం ఆంధ్రా 3 కెరన్ ర్యాలీ కార్యక్రమం

**పులివెందుల మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నకు చెందిన 3 రన్ ర్యాలీ ని మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ ర్యాలీ స్థానిక గాంధీ సర్కిల్ నుండి వెంకటేశ్వరస్వామి గుడివరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. వెంకటేశు,గౌరవ కౌన్సిలర్ లు,పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు,సచివాలయం సెక్రెటరీ లు,మరియు వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవాలి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని పలు ఆలయాలలో కాంగ్రెస్ పార్టీ వేలూరు శ్రీనివాసులు రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటిలో భాగంగా ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకొని పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ పద్మావతి వెంకటరమణ ఆలయంలో, శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో పార్నపల్లి రోడ్డు సమీపాన ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులచే నిర్వహించారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక మరియు తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినట్లు ఆంధ్రప్రదేశ్లో కూడా రానున్న 2024 ఎన్నికలలో ఘన విజయాన్ని సాధిస్తే ఏపీ ప్రజలకు ప్రత్యేక హోదా, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఏపీ ప్రజలకు దక్కుతాయని ధీమా వ్యక్తం చేస్తూ పలు ఆలయాలలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవత మూర్తులను దర్శించుకుని వేడుకోవడం జరుగుతుందని, పట్టణ ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపిక



**వేంపల్లె మేజర్ న్యూస్:**సబ్ జూనియర్స్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ వెల్లడించారు. శనివారం ఆ పాఠశాలలో ఇంఛార్జి హెచ్ఎం రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఆదిశేషారెడ్డి, వెంకట శ్రీరామ్, విష్ణువర్ధన్, పునేష కుమార్, నాగేష్, సాయి ఈనెల 24, 25 తేదీల్లో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిల్లో పాల్గొనున్నట్లు పిడి రాజశేఖర్ తెలిపారు. వీరి పట్ల ఉపాధ్యాయులతో పాటు పిడిలు రాజశేఖర్, జయప్రద, ప్రాన్సిస్ రవికుమార్ హర్షం వ్యక్తం చేసి, జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువకుడు అదృశ్యం..బంధువులకు అప్పగింత

**వేంపల్లె మేజర్ న్యూస్:** గత ఏప్రిల్ నెలలో ఇంటి నుంచి అదృశ్యమైన యువకుడుని వేంపల్లె పోలీసులు బంధువులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే వేంపల్లె పట్టణం ఇమామ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ బాషా కుమారుడు షేక్. బాబా ఫక్రుద్ధిన్(26) ఈ ఏడాది ఏప్రిల్ 20 వ తేదీన ఇంట్లో నుంచి అదృశ్యమయ్యాడు. ఈ మేరకు మే నెల 2వ తేదిన అతని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్, పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్, ఆదేశాల మేరకుగాలింపు చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని పూణే నగరంలో ఓ హొటల్ నందు పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి నేరుగా వేంపల్లె పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి షేక్ బాబా ఫక్రుద్దీన్ ను బంధువులకు అప్పగించారు. బిటెక్ నందు ఫెయిల్ కావడం కారణంగా తను మానసిక ఒత్తిడికి గురై ఇంటి నుంచి అదృశ్యమైనట్లు బంధువర్గాలు వెల్లడించారు. అయితే పోలీసులు చూపిన ప్రత్యేక చోరవ పట్ల తమ అబ్బాయి తమ ఇంటికి చేరుకున్నాడని, సిఐ చాంద్ బాషాను బంధువర్గాలతో పాటు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మహేష్, కిరణ్, మహిళా కానిస్టేబుల్ రమణమ్మ పాల్గొన్నారు.



## నాగరికత ప్రస్థానంలో రచయితల పాత్ర ప్రశంసనీయం

**(మొదటి పేజీ తరువాయి)** శ్రీవెంకటేశ్వర స్వామి నివాసం ఉన్న తిరుమలకు కడప తొలిగడప అన్నారు. కాలజ్ఞాని వీర బ్రహ్మం స్వామి, పదకవితా పితామహుడు అన్నమయ్య ప్రభవించిన గడ్డ అన్నారు. అరుదైన కలివి కోడి, అపూరమైన ఎర్రచందనం, అపారమైన ఖనిజ సంపద, పావనమైన నదీ నదాలు, ప్రవిత్ర మైన పుణ్య క్షేత్రాలకు అలవాలమైన గడ్డ అన్నారు. కడప జిల్లా చరిత్రను, సంస్కృతిని భావి తరాల వారికి, బాహ్య ప్రపంచానికి రచయితలు మాత్రమే తమ పుస్తకాలు ద్వారా తెలియజేయగలరూ అన్నారు. సత్య హరిశ్చంద్ర, శ్రవణ కుమార చరిత్ర అను రెండు చిన్న పుస్తకాలు ఒక సామన్యుడైన కరమ్ చంద్ గాంధీని మహాత్ముని చేశాయని చెప్పారు. తెలుగు భాష అతీ ప్రాచీనమైన భాష అన్నారు. క్రీస్తు శకం 575 లోనే కడప జిల్లా యర్రగుడి పాడు వద్ద తొలి తెలుగు శాసనం లభించింది అన్నారు. కడప విశిష్టతను తెలియజేస్తూ తెలుగులో మంచి పుస్తకాలు రావాల్సి ఉంది. ఈ ప్రవిత్ర బాధ్యతను రచయితలు మాత్రమే నిర్వతించగలరూ. కడప జిల్లా రచయితల సంఘం దినదిన ప్రవర్ధ మానం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ హుసేన్ (సత్యగ్ని), కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మూలం మల్లికార్జున రెడ్డి, విశిష్ట అతిథిగా విజయ బాబు, పెద్ద సంఖ్యలో రచయితలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి)**గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జేసి పేర్కొన్నారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజకుమార్ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల వల్ల ప్రతి ఒక్కరిలో సుహృద్భావం ఏర్పడుతుందన్నారు. 15 సంవత్సరాలు నిండిన అన్ని వయసుల వారు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐదు క్రీడ అంశాలలో ఆసక్తి కలిగిన క్రీడల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర అవగాహన ర్యాలీ బంగ్లా నుంచి బయలుదేరి చెక్ పోస్ట్ వద్ద గల శివాలయం కూడలి మీదుగా తిరిగి బంగ్లా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ డి ఈ ఓ శ్రీరామ్ పురుషోత్తం, జిల్లా స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్, నగర ప్రముఖులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పారిశ్రామిక ప్రగతి జిల్లాకు మైలురాయి

**(మొదటి పేజీ తరువాయి)**తయారీలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ సంస్థ 2266 మందికిపైగా ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా.. ఈ ప్రాంతంలో ఏర్పాటయింది. అంతేకాకుండా స్వలాభం కోసమే కాకుండా బద్వేలు నియోజకవర్గ పరిసర ప్రాంత రైతులకు లబ్ది చేకూర్చేలా కంపెనీ ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును.. రైతుల నుండే నేరుగా కొనుగోలు చేస్తోంది.భవిష్య అవసరాల కొరతను తీర్చేందుకు గాను.. ఈ కంపెనీ ద్వారా రానున్న 8 ఏళ్లలో 80,000 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే.. 1000 మంది రైతులకు సబంధించి 5000 ఎకరాల్లో రాయితీ ధరతో చెట్లను నాటడానికి అవకాశం కల్పించారు. సీపీఎల్ పరిశ్రమకు నీటి అవసరాలకు గాను.. ప్రభుత్వం బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ నుండి 0.07 టీఎంసీల నీటిని కూడా కేటాయించారు. అందుకోసం.. రిజర్వాయర్ నుండి ప్లాంట్ సైట్ వరకు రూ.45 కోట్లతో వాటర్ పైప్ లైన్ కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నిరంతారాయ విద్యుత్ సరఫరా కోసం ఏపీ ఐఐసి ద్వారా రూ.19.11 కోట్లు వెచ్చించి 132 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమంలో అగ్రోస్ డిస్టిక్ మేనేజర్ విజయకుమార్,ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్. వెంకట సుబ్బయ్య,ఏపీ ఐఐసి ఈ.ఈ శ్రీనివాస మూర్తి , ఆర్డీవో వెంకట రమణ బద్వేల్ నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు యువ నాయకులు ప్రజలు పాల్గొన్నార్ను

## శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ అక్షింతలు వితరణ



**చిన్నమండెం మేజర్ న్యూస్:**కార్యక్రమం చిన్నమండెం మండల కేంద్రంలోని బలిజ పల్లె సీతారామస్వామి గుడిలో వైకుంఠ ఏకాదశి రోజున అనగా 23 12 2023 నా జరిగినది అయోధ్య నుంచి రాష్ట్రాలకు రాష్ట్రాల నుండి జిల్లాలకు జిల్లాల నుండి మండల కేంద్రాలకు వచ్చిన అక్షింతలు మండలంలోని చిన్నమండెం దేవగుడిపల్లె కొత్తపల్లె చాకిబండ మల్లూరు వండాడి దిగువగొట్టివేడు పడమటి కోన చినర్స్ పల్లె కలిబండా పోలిమిరపల్లె బోనమల కేసాపురం పంచాయతీలకు స్వామివారి అక్షింతలు చిత్రపటం కరపత్రం ఆయా పంచాయతీలకు ఆ గ్రామంలోని రామాలయ గుడి చైర్మన్ లకు ప్రజలు బృందాలకు అప్పగించడం జరిగింది. వారు ఈ యొక్క చిత్రపటం కరపత్రం స్వామివారి అక్షింతలు వారి గ్రామాల్లోని ప్రతి పల్లెకు ప్రతి హిందూ ఇంటికి జనవరి 1 నుండి 5వ తేదీ వరకు చేర్చు విధముగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమము రామాలయం గుడి నుండి భజన బృందాలతో ఊరేగింపుగా చిన్నమండలంలోనే ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగింపుతో భజనలు భజనలు చేసుకుంటూ వారికి అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో విహెచ్పి మహేంద్ర రాజుగారు ఆర్ఎస్ఎస్ శివ గారు ఆలయ గుడి చైర్మన్ నాగభూషణ్ గారు ఎస్ ఎస్ ఎఫ్ హరి కుమార్ గారు ఎస్ ఎస్ ఎఫ్ రాజశేఖర్ గారు భజన బృందాలు కార్యకర్తల ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించడం జరిగినది.

## 12వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలో ని తహసిల్దార్ఆఫీసుముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడివర్కర్లు.హెల్పర్లు మినీ అంగన్వాడీ వర్కర్లు సమ్మె పన్నెండవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు.భైరవప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల సమ్మె 12వరోజుకు చేరే సమయానికి సీఎం జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాకు రావడం తో అంగనవాడి నాయకులను, సిఐటియు నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం దుర్మార్గమనీ ,ఇలాంటి చర్యలు సిగ్గుగా ఉందన్నారు. కడప జిల్లాలో ఫ్యాక్టరీలు ఓపెన్ చేయడం కాదు అంగన్వాడీలు 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు వారికి వెంటనే జీతాలు పెంచాలని వారు ఆవేదన వ్యక్తపరిచారు. సమ్మె చేసే అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం చులకన భావన గా చూస్తే మూడు నెలల లోపల ఓట్ల రూపంలో ఓటమి తప్పదని వారు హెచ్చరించారు. అంగన్వాడీ ఇళ్లకు వెళ్లి పోలీసులు నోటీసులు జారీ చేయడము హేయమైన చర్య అని వారన్నారు. అంగన్వాడి టీచర్లు ఏమైనా దొంగలా? హత్యలు చేశారా? అలాంటి వారికి ఏ విధంగా ఈ ప్రభుత్వం నోటీసులు ఇస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్సాహంగా 3 కేమారథాన్

**వల్లూరు మేజర్ న్యూస్:**ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఔత్సాహిక క్రీడాకారులు ప్రజలలోకి తీసుకెళ్లేందుకు మండల పరిధిలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్ లో శనివారం 3 కే మారథాన్ రన్ ను ఎంపీడీవో జయశ్రీ ప్రారంభించారు. ఇక్కడి నుంచి ప్రారంభమైన మారథాన్ రన్ కె.వి పల్లె వరకు సాగింది. ఈ కార్యక్రమం ఆడుదాం ఆంధ్రాఈనెల 26న ప్రారంభం అవుతుందని తెలియచెప్పేందుకే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు మండల విద్యాశాఖ అధికారి లీలమ్మ . వల్లూరు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపాల్ రెడ్డి సచివాలయం ఆయా ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాఠశాలల పిఇటిలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు



## చిట్వేలి రాపూర్ సరిహద్దు లో ప్రమాదం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూరు సరిహద్దు ప్రాంతంలో శుక్రవారం నాలుగు గంటలకు గూడూరు నుండి బయలుదేరిన లారీ ఎండు మిరపకాయలు లోడుతో వస్తున్న లారీచిట్వేలి రాపూరు సరిహద్దు రోడ్డులో బ్రేక్ ఫైల్ కావడంతో లోయలోకి పడిపోవడం జరిగింది అదృష్ట వాస్తు క్రింద భాగం పూర్తిగా చదరంగా ఉండటంతో లారీలో ఉన్నటువంటి వ్యక్తులకి ఎలాంటి గాయాలు కాకపోవడంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఇటీవల సరిహద్దు నిన్న జరిగిన భారీ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు ఇటీవల భారీ ప్రమాదం జరగడంతో ప్రాణ నష్టం కూడా అదే స్థాయిలో ఉన్నప్పుడు మండల ప్రజలు చేసిన సహాయం చేతులెత్తి మొక్కాలి నేడు జరిగిన ప్రమాదం ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు చిన్న చిన్న గాయాలు కావడంతో వారు హాస్పిటల్లో చేరి తాత్కాలిక చికిత్స చేయించుకోవడం జరిగింది నిన్న రాత్రి ఎండు మిరపకాయలను వేరే వాహనాలలో తరలించడం జరిగింది ప్రస్తుతము లారీ బయటకు తీసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారము.

## రైల్వేస్టేషన్ బోర్డ్ మెంబర్ చలపతిరావు కు ఘనంగా సన్మానం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆల్ఆఫ్యు దివ్యాంగుల, వయోవృద్ధుల సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గుంతకల్ డివిజన్ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెంట్ బోర్డ్ మెంబర్ గా ఎంపికైన ఎర్ర దాసరి చలపతిరావుని శాలువా కప్పి, పూలమాల వేసి చాలా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగుడైన వై. చలపతిరావు ను ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ బోర్డు కన్సల్టెంట్ బోర్డ్ మెంబర్ గా నియమించడం ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాజా మొహిదీన్, ప్రధాన కార్యదర్శి రషీద్ ,యదార్థుడు, ముబారక్ కొండమ్మ, మహేష్ కుమార్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## హార్టి కల్చర్ కాలేజ్ లో రైతు దినోత్సవ వేడుకలకు పంజం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట పరిధి ఆర్టికల్స్ కాలేజీలో శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా డాక్టర్ వెంకటరమణ ఆహ్వానం మేరకు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి హాజరయ్యారు.ఆయన రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో ఎక్కడా లేనివిధంగా రైతులు కోసం ప్రతి సచివాలయంలో అగ్రికల్చర్ ఆర్టికల్చర్ అధికారులను చేపట్టారు. రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచారు . వీటిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరుతున్నారు .అలాగే రైతులను శాలువాతో బహుమతులుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బండారు మల్లికార్జున మండలంలోని సర్పంచులు సుబ్రహ్మణ్యం, చంగల్రెడ్డి, ఎక్స్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం అగ్రికల్చర్ ఆర్టికల్చర్ అధికారులు పకృతి వ్యవసాయం అధికారులు మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టిడిపి సంఘీభావం

**రాజంపేట ప్రతి నిది మేజర్ న్యూస్ :**రాజంపేటలో కొనసాగుతున్న అంగన్వాడి మహిళలుకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా అంగన్వాడి ఉద్యోగస్తులు కొనసాగిస్తున్న దీక్ష కు మద్దతు తెలియజేసిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ త్వరలో అధికారం లోకి రాబోతుంది అని తమ సమస్య లను తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య లు పరిష్కారం కి కృషి చేస్తాము అన్నారు ఈ కార్యక్రమం లో రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, యన్ ఆర్ ఐ టి డి పి కువైట్ ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు, రాజంపేట మండలం ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యంనాయుడు ,టి యన్ యస్ యఫ్ ,కిషోర్, బాలాజీ,మారుతి,నవీన్,మహేష్, మరియు రామ్మోహన్ టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయంలో మాడల్స్



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల మండలం పరిధిలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఎన్ఎఫ్ ఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు వినూత్న పద్ధతిలో అదనపు ఆదాయాన్ని పొందాలంటే ఏటీఎం మోడల్ వేసుకోవాలని అన్నారు పులివెందులలోని తుమ్మల పల్లి గ్రామంలో లక్ష్మీదేవి,సాయి గంగ ఏటీఎం మోడల్లో బెడ్లు రూపంలో వేసి ఆకుకూరలు,కూరగాయలు, గడ్డ జాతి, తీగజాతి, పెట్టించడం జరిగింది. ఈ మోడల్ ఉద్దేశం 15 రోజుల నుండి ఆకుకూరల నుండి ఆదాయం రాయడం గడ్డ జాతి కూరగాయల నుండి రైతుకు నిరంతరం ఆదాయం తీసుకోవచ్చని పెట్టించడం జరిగింది. లింగాల మండలం పరిధిలోని ఆకుల గారి పల్లి గ్రామంలో యశోద అనే సభ్యురాలకు వర్షాధార భూములు వర్షా బావ పరిస్థితులను తట్టుకొని పంటలు పండించుకునేలా మూడు అడుగుల ఒక్క కంది, ఆముదం, వాటికి చుట్టువైపులాఒక్క అడుగు దూరంలోమొటిక, సజ్జ,అనప, అలసంద పెట్టించడం జరిగింది. వాటి ఉద్దేశం వర్షం తక్కువైనా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ఘన ద్రవ కషాయాలతో పంటలను పండించవచ్చని వారు తెలియజేసి మోడల్ పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్ ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స్ పద్మావతి,లక్ష్మి విజయ, ముని లక్ష్మి,సుశీల,శోభారాణి,యశోద, సాహితి,చంద్రకళ, జయలక్ష్మి, గంగాభవాని,శశికళ, అరుణ,రైతులు పాల్గొన్నారు.

## కరాటి విద్యార్థులకు 15000 ఆర్థిక సహాయం




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాడ్ కరాటి పోటీలకు రాజంపేట నుండి 7 మంది కరాటి విద్యార్థులు కలకత్తాకు కాంపిటీషన్ లో పాల్గొంటున్న సందర్భంగా మన రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టివెంకటరమణ ని ఉద్దండపు బాలాజీ, రెడ్డి ప్రవీణ్ కరాటి ట్రైనర్స్ సంప్రదించి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని కోరారు. ఈ సందర్భంగా ట్రైనర్స్ను సన్మానించి విద్యార్థులతో కలిసి ఆర్థిక సహకారం 15000 అందించడం జరిగింది. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణా మాట్లాడుతూ విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపి గేమ్స్ లో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు మన రాజంపేటకు గుర్తింపు తేవాలని కోరడం జరిగింది .అలాగే క్రీడలు మానసిక వికాసాన్ని మనోధైర్యాన్ని పెంచుతాయని సమాజానికి ఒక మంచి పౌరులను అందిస్తాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపి ,కొత్తూరు వీరయ్య ఆచారి, పోలిశెట్టి శ్రీనివాసులు ,కిషోర్, జనసేన వీర మహిళలు పోలిశెట్టి రజిత, జెడ్డా శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఆచూకీ తెలియజేసిన వారికి రూ.50 వేలు పారితోషికం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండలం మన్నూరు ఎర్రబల్లి లో నివాసం ఉంటున్న ఏడవ తరగతి విద్యార్థిని బోధనవు తర్సప్రియ ఈరోజు తెల్లవారుజాము నుంచి కనిపించడం లేదని బాలిక తండ్రి మహేశ్వరయ్య మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని పావ ఆచూకీ కోసం ముమ్మర గాలింపుచర్యలు చేప ట్టారు. బాలిక అదృశ్యం అయిందని మీడియాగ్రూపు ద్వారా తెలుసుకున్న రాజంపేట నియోజవర్గం టిడిపి నేత గంటా నరహరి స్పందించి వెంటనే పాప ఆచూకీ తెలియజేసిన వారికి వెంటనే 50 వేలరూపాయలు అందజేస్తామని ప్రకటించారు. అదేవిధంగా మన్నూరు పోలీసులు పాప ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ 9122100573, 9121100572 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలపాలని కోరారు.

## వికలాంగులకు చేయూత



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**దీనజన సేవా సమితి అధ్యర్యంలో వికలాంగుల సంక్షేక వయోవృద్ధు ల సంస్కమ శాఖ సహకారం తో దివ్యంగులకు ఉచితంగా వీల్ చైర్ లు వినికిడి ఎంత్రాలు, క్రేచెస్, వృద్ధులు కు చేతి కర్ర లు పంపిణి : దీనజన సేవా సమితి ప్రెసిడెంట్ చంద్రమోహన్ సెక్రటరీ పాల్ సుధాకర్ ఆధ్వర్యంలో జ్యోతి మనోవికాస కేంద్రం రాజీవనగర్ చేనేత కాలనీ నందు పేద దివంగు లకు వీల్చైర్ లు, క్రచెస్, వినికిడి యంత్రం లు, పేద వృద్ధులు కు చేతి కర్ర లు ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ స్టేట్ డైరెక్ట్ సాత్రి మార్బల్ శ్రీను ముఖ్య అతిధి గా పాల్గొనరు, డైరెక్టర్ సాత్రి శీను దీన జన సేవా సమితి ప్రైసిడెంట్ చంద్రమోహన్ సెక్రటరీ పాల్ సుధాకర్ వీల్ చైర్ లను, వినికిడి యంత్రం లను, వృద్ధులు కు చేతి కర్ర లను, క్రచెస్ ను పంపిణి చేసారు ఈ సందర్బంగా డైరెక్టర్ శ్రీను మాట్లాడు తు దీన జన సేవా సమితి వారు దివ్యంగుల కు ఉచిత ము గా పంపిణి చేయండి ఎంతో హర్షనీయం అన్నారు మానవ సేవా మాధవ సేవా అని వికలాంగుల కు సేవా చేయడం ఒక వరం అని చంద్రమోహన్ సెక్రటరీ సుధాకర్ ను సంస్థ సేవలు ను కొనియాడారు ఉపకారణాలను దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు ఈ సంస్థ కు మా ప్రభుత్వం వైస్సార్ పార్టీ ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తుంది అన్నారు 15 మంది కి వీల్ చైర్ లు,30 మంది కి చేతి కర్ర లు,10 క్రచెస్,6 మందికి వినికిడి యంత్ర లు పంపీణి చేసారు ఈ కార్యక్రమం లో గండికోట ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, దీన జన సేవా సమితి సభ్యులు కిరణ్ కుమార్,మేరీ ఫ్లోరెన్స్, వనజ దివంగులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా పూజలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం లోని ముస్లిం కోట నందు వెలసిన అతి పురాతన శ్రీ లక్ష్మీ కాంత దేవస్థానము నందు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్బంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివరామ నంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో మంజునాథ రావు, హరిత దంపతులు చండీ హెూమము, పూర్ణహుతి హెూమం దిగ్విజయంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శిగా రవీంద్ర వర్మ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు లో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శిగా రవీంద్ర వర్మను ఎన్నుకున్నట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు పి. ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీవో హెూం నందు ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో కార్యనిర్వహక సమావేశం కార్యనిర్వహక సమావేశం నిర్వహించామని, ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య కార్యదర్శిగా రవీంద్ర వర్మ ను, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్ ను,జాయింట్ సెక్రటరీలుగా కిరణ్ కుమార్,ఎన్ ఉషారాణిని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతా రామలక్ష్మణుల గ్రామోత్సవం

**సిద్దవటం మేజర్ న్యూస్:**మండలంలోని పార్వతీపురంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం సీతా రామలక్ష్మణుల ఉత్సవ మూర్తులను గ్రామ ప్రజలు వైభంగా గ్రామోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పార్వతీ పురంలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో స్వామి వారి మూల విరాట్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక భక్తులు స్వామి వారి ఉత్సవ మూర్తులను అలకంరించి పల్లకిలో కొలువు తీరారు. స్వామి వారి గ్రామోత్సవం పురవీదుల గుండా జరిగింది. స్వామి వారి పల్లకి నివాస గృమాల గుమ్మం వద్దకు రాగానే మహిళా భక్తులు స్వామివారికి కాయా కర్పూలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనం స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పోటెత్తిన భక్తులతో రంగనాయక స్వామి గుడి ఆవరణం గోవింద నామస్మరణతో మారుమోగాయి. వాటిలో భాగంగా ఆలయానికి వచ్చినటువంటి వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం గుప్తా మెడికల్ స్టోర్ దినేష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల సీఎం ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి వేముల జడ్పిటిసి బైపురెడ్డి పులివెందుల పట్టణ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి రాష్ట్ర సివిల్స్ సప్లైడైరెక్టర్ హల్ గంగాధర్ రెడ్డి పులివెందుల కౌన్సిలర్లు ఈశ్వరి దేవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ కుమార స్వాములవారు శ్రీ బ్రహ్మ పదం బ్రహ్మంగారి ఉపాసకులు డాక్టర్ కృష్ణమాచారి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి రంగనాథ స్వామి ఆశీస్సులను పొందారు.

ఈ కార్యక్రమాన్ని అంతా పర్యవేక్షించినా ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి ఆల కమిటీ పాలకమండల్ సభ్యులు పొట్టి పొట్టి మాధవాచారి కాబొ జీ మల్లికార్జున నంగి సోమేశ్వరమ్మ అంగడి విజయలక్ష్మి ఆలయ కమిటీ ఈవో రమణ ఆలయ సిబ్బంది మెడికల్ స్టోర్ దినేష్ చల్లా వంశీయులు పులివెందుల డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

### రైల్వే కోడూరులో...

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** శనివారం ఉదయం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రైల్వే కోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఓబులవారిపల్లె మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్య దర్శి దుర్గా నాగేంద్ర ,అంబటి మురళి ,తిరుపతి తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, 2024 నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో ఉండేటట్లు చూడాలని శ్రీ వారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.

### ప్రొద్దుటూరులో...



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్** మార్గశిర మాసంలో వచ్చే పవిత్ర పుణ్య పర్వదినం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం స్థానిక పట్టణ వైష్ణవాలయాలన్ని హరి నామస్మరణతో తెల్లవారు జాము నుండే మార్మోగాయి. బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పాత మార్కెట్ లోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) వారి ఆలయంలో ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, తులసి మాల సమర్పణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ సందర్భంగాతెల్లవారు జాము నుండే భక్తుల రాకతో క్యూ లైన్లు పోటెత్తాయి. గోవింద నామ స్మరణ చేస్తూ భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఉత్తర ద్వార ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్లు, చలువపందిళ్లు ఏర్పాటు చేశారు. పాల్గొన్న భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరం సమర్పించుకుని చల్లగా కాపాడాలని వేడుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### రాయచోటిలో...



**రాయచోటి, మేజర్ న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం మాసాపేటలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్వామి వారి దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అందరికీ మంచి జరగాలని,రాయచోటి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని స్వామి వారిని కోరుకున్నానని చెప్పి ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

### వేంపల్లెలో...



**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శనివారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీవీరాంజనేయ స్వామి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో తెల్లవారుజామున 3.00 నుంచే మహిళలు, భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేయడం వల్ల స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. అర్చకులు హరిప్రవీణ్, ప్రసాద్ శర్మలు వెంకటేశ్వరుని, వృషభాషలేశ్వరుని ప్రత్యేక అలంకరణ, అభిషేకం, అర్చనలు చేశారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ కురాకుల వెంకటేష్,ఈఓ శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

### బి.కొత్తకోటలో

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీతో పాటు మండల పరిధిలో పలు ఆలయాలలో శనివారం భక్తులు వైకుంఠ ఏకాదశి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాలను వివిధ రకాల విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా బి. కొత్తకోట పట్టణం బీసీ కాలనీలో వెలసి ఉన్న శ్రీ పద్మావతి లక్ష్మీ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా ప్రవేశాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బి.కొత్తకోటలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని బాబాకు ప్రత్యేక అలంకరణ చేసి మహావిష్ణువుకు విశేషాలంకరణ, పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు



### ములకలచెరువులో...



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో శనివారం ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. కనుగొండలో వెలిసిన కనుకొండ రాయస్వామి ఆలయం, స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయలలో సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి ప్రాతఃకాల పూజ నిర్వహించిన ఆలయ అర్చకుల ఉత్సవ మూర్తులను పల్లకి సేవలో ప్రతిష్టించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రంగురంగుల పూలతో అలంకరించిన ఆలయాలు తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తుల సౌకర్యార్థం ఎస్ ఎల్ వి ట్రేడర్స్ అధినేత దిసాగునివారిపల్లెకు చెందిన వై. రెడ్డప్పరెడ్డి బస్టాండ్ నుండి కనుగొండ ఆలయం వరకు ఉచిత ఆటో సర్వీసులను ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై గాయత్రి ఆలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

### లక్కిరెడ్డిపల్లిలో...



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హరీష్ స్వామి, కమిటీ సభ్యులు ప్రసాద్ లు ఎంపీపీ కుటుంబ సభ్యుల ను సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. త్వరలో ఆలయంకు వచ్చే మార్గమధ్యంలోని రోడ్డుకు సిమెంట్ రోడ్డును వేయిస్తామని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు తెలియజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మర్రిచెట్టు వద్ద వలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

### రాజుపాళెంలో...



**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఇక్కడికి వచ్చిన భక్తుల గోవింద నామస్మరణ మధ్య శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి పరిణయం కమనీయంగా సాగింది శనివారం రాజుపాళెం మండలం అర్కటవేముల గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణంలో ఈ కళ్యాణోత్సవం నిర్వహించారు .ప్రత్యేక పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచారు. అర్చక స్వాములు స్వామి అమ్మవార్లకు కంకణ ధారణ, శిరస్సుపై జిలకర బెల్లం ఉంచి కళ్యాణ తంతును నిర్వహించారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ మాంగల్య ధారణ చేయించారు. అనంతరం కళ్యాణోత్సవంలో భాగంగా ముత్యాల తలంబ్రాలు అర్చకులు పూలచెండును భక్తులపై విసిరే ఘట్టంతో పులకించిపోయారు. వైకుంఠ ఏకాదశి రోజున నిర్వహించిన కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి భక్తులు తన్మయత్వం పొందారు.. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా భక్తులు స్వామి అమ్మవార్లను కీర్తిస్తూ గీతా లాపన చేశారు.

### కురబలకోటలో...



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని కురబలకోట మండలం,తెట్టు పంచాయతీలో వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చార న్నారు. ఇందులో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి,విశేష పూజలు నిర్వహించామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి,తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### దువ్వూరులో....

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** పాత దువ్వూరు లోని సుప్రసిద్ధ ఆలయం అభిమన్యుడి మనవడు పరిక్షిత్తు మహారాజు కొడుకు జనమేజయ మహారాజు చే నిర్మించబడ్డ శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ చైర్మన్ కొర్రపాటి వెంకటసుబ్బయ్య ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా వేకువజామునుండే పెద్ద సంఖ్యలో భక్తులు లక్ష్మణ, హనుమ, సీతమ్మ సహిత శ్రీ కోదండ రాముడిని ధర్శించుకున్నారు, ఆలయ అర్చకులు భూమరాజు సురేంద్రశర్మ, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్త ప్రసాదములు అందజేశారు, అలాగే గుడిపాడు గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. భీమునిపాడు గ్రామానికి చెందిన అప్పన్న గారి రామాంజనేయులరెడ్డి ధర్మపత్ని శారదా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వెల్లాల నరసింహయ్య స్వామి తెలిపారు. అలాగే స్వచ్ఛంద సంస్థ శ్రీ వినాయక ఫౌండేషన్ ద్వారా దాతల సహాయముతో పాత దువ్వూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ఆరోగ్యానికి ఆటలు చాలా మంచిది

### -ఆడుదాం ఆంధ్రపై ర్యాలీ - ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆటలు ఆడడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని దువ్వూరు మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ ,జగదీశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జీవంతం చేయాలని అన్ని గ్రామాలలోని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మాంత్రికుడు పివి నరసింహారావు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గద్దెక్కించిన ఆర్థిక మాంత్రికుడు మాజీ ప్రధాని పివి నరసింహారావు అని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. పివి నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ పివి బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, పరిపాలనాదక్షుడని కొనియాడారు. అలాగే ఏపి ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు అమలు చేశారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, నరసింహరెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, మహబూబ్ బాషా, వినయ్, బద్రీ, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు పుస్తకాలు వితరణ



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం కొర్రపాడు రోడ్డు లో వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ కు చెందిన జి. సంతోష్ కుమార్ , జి.మాధవి, అనే విద్యార్థినీ విద్యార్థులు సుమారు రూ.15,000 విలువ చేసే 25 పుస్తకాలను కళాశాల గ్రంథాలయాని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి. నాగరాజు మాట్లాడుతూ ఇదే విధంగా అన్ని విభాగాల విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడిన తర్వాత విద్యానభ్యసించిన కళాశాలకు ఎంతో కొంత తమ తమ వంతు సహాయమును అందించాలని అప్పుడే కళాశాల పురోగతి చెందుతుందని అశాభావం వ్యక్తంచేశారు. ఇదే విధంగా మిగతా డిపార్టుమెంటులను కూడా స్టూడెంట్స్ సేవాదృక్పదాన్ని పెంపొంది వారి వారి డిపార్టుమెంట్ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులను భాగస్వాములను చేయించి కళాశాలను ముందుకు తీసుకెళతారని తెలిపారు.

## టిడిపి 150కి పైగా స్థానాల్లో గెలవనుంది

### - టీడీపీ నాయకులు నంద్యాల కొండారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** టిడిపి 150కి పైగా స్థానాల్లో గెలవబోతోందని టీడీపీ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ పాలనపై విసుగుతో వున్నారని, రానున్న ఎన్నికలలో వైసీపీ కి ఓటమి తప్పదన్నారు. ప్రొద్దుటూరు లో గెలుపు గుర్రం ఎవరో టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలుసని, గెలిచే అభ్యర్థికి బాబు టికెట్ ఇస్తారని, ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగురవేస్తామని వివరించారు. ప్రొద్దుటూరులో కొంత మంది తప్పుడు మార్గంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కు చెందిన వాట్సాప్ గ్రూపులలో మాపై తప్పుడు వార్తలు వైరల్ అవుతున్నాయని తెలిపారు. ప్రొద్దుటూరు టీడీపీ టికెట్ గురించి ఎమ్మెల్యే రాచమల్లు ఎందుకు ప్రకటనలు చేస్తున్నారో ప్రజలకు అర్ధం అవుతుందని వివరించారు. రాబోయే ఎన్నికల్లో 150 సీట్ల కంటే ఎక్కువగా టీడీపీ గెలుస్తుందని స్పష్టం చేశారు.



## 12వ రోజుకు చేరుకున్న సమ్మె

**కలసపాడు మేజర్ న్యూస్ :**బద్వేల్ లో శనివారం అంగన్వాడి వర్కర్లు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 12 రోజుల భాగంగా స్థానిక సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి.డి.పి.ఓ) కార్యాలయం నుండి ఎన్జీవో కాలనీలోని వైయస్సార్ విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్లి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ దివంగత నేత కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా నాడు ప్రతిపక్ష నేతగా అంగన్వాడీలకు మా ప్రభుత్వం రాగానే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని, మినీ సెంటర్లలో మెయిన్ సెంటర్లుగా మారుస్తానని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, కనీస వేతనం అమలు చేస్తానని, హెల్పర్లకు ప్రమోషన్లు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరిచి గడచిన నాలుగున్నర సంవత్సరాలలో హామీలు అమలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో చట్టబద్ధంగా అంగన్వాడీలు 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మెను నిర్వీర్యం చేసే దానికి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా మూసివేసిన అంగన్వాడీ సెంటర్లను దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి తెరచడం అత్యంత బాధాకరమని, శిశు సంక్షేమ




శాఖ మంత్రి నిసిగ్గుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేశారని ప్రకటించడం, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రస్తుతమిస్తున్న వేతనాలే ఎక్కువ అని ప్రకటించడం అన్యాయమని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుందిన ఓ రాజన్న మీరైనా అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారానికి మీ బిడ్డకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు కదిరయ్య, భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు కె. సుభాషిని, ప్రధాన కార్యదర్శి,ఆర్.హుసేనమ్మ, నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, కృష్ణవేణి, రాధమ్మ, అరుణమ్మ, మహాలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, లీలావతి, ఉమాదేవి మరియు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం..రైతులకు సన్మానం కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతలైన రైతులను శాలు వ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రైతు సోదరులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుంది. దుక్కి దున్నిన నాటి నుండి పంటను అమ్మి డబ్బు చేతికొచ్చే వరకు రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలి. దేశానికి రైతు వెన్నుముక. రైతు లేనిదే ఈరోజు మనిషి లేడు. నిరంతర శ్రమజీవులైన అన్నదాతలందరికి జాతీయ రైతు దినోత్సవం శుభాభినందనలు. వ్యవసాయంలోనే సాయం ఉన్నది అగ్రికల్చర్ లోనే కల్చర్ ఉన్నది కావున దేశానికి అన్నం పెట్టే రైతు కన్నీరు పెట్టకూడదు ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది పేరుకే రైతు భరోసా కేంద్రాలు ఉన్నవి ఎక్కడ కూడా వాటిల్లో పంటను కొనడం గాని రైతులకు సహాయం చేయడం గానీ జరగడం లేదు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా రాయలసీమ లాంటి ప్రాంతంలో రైతులు డ్రిప్ ఇరిగేషన్ పై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు డ్రిప్పు పరికరాలు కావలసిన సబ్సిడీ కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వము ఉన్నది



రాష్ట్రంలో ఏ విపత్తు జరిగిన మొదటగా నష్టపోయేది రైతే అటువంటి రైతులు ఆదుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మొన్న వచ్చిన మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ బిజెపి రాజంపేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బీజేవైఎం జిల్లా నాయకులు పి సూర్యచంద్ర ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి పి రమణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సన్మాన పొందిన రైతులు నరసారెడ్డి యువరైతు శశి రైతులు పాపయ్య మల్లికార్జున శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు నోటీసులివ్వడం సరికాదు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా సమస్యలను ఎక్కడ ప్రస్తావిస్తారో, పరిష్కరించమని అడుగుతారో అని ఉపాధ్యాయ సంఘం నాయకులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం సరైనవిధానం కాదని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మూడు రోజుల కడప జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేయకూడదంటూ శనివారం ఆయన ఇంటివద్ద ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు ఇలా జరగలేదన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే జిల్లాలోని ఉపాధ్యాయ సంఘ నాయకులు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి పోకుండా చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికీ విఘాతం కలిగించడమేనన్నారు. రాష్టంలోని ఉద్యోగ ఉపాధ్యాయాలకు పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను విడుదల చేయాలని, 11 వ పిఆర్సీ బకాయిలను ఏకమొత్తంగా ఒకేసారి చెల్లించాలని, పియఫ్ , ఏపీజిఎల్ఐ రుణాలను చెల్లించాలని, ఆర్జిత సెలవుల మొత్తాలను వెంటనే చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మధ్యంతర బృతిని ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసి స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరపాలన్నారు.

## డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి సొంత నిధులు కేటాయించిన మాజీ ఎమ్మెల్యే

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం 14వ వార్డులో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి తన సొంత నిధులు కేటాయించి వెంటనే పని పూర్తి చేయాలని టిడిపి నాయకులను ఆదేశించారు శనివారం వార్డ్ టిడిపి ఇంచార్జ్ లక్ష్మీదేవి మరికొందరు రమేష్ కుమార్ రెడ్డి దృష్టికి డ్రైనేజీ సమస్య తీసుకెళ్లారు రమేష్ కుమార్ రెడ్డి వెంటనే అక్కడికి వెళ్లి వారి సమస్యను చూసి అక్కడ మురుగు దోమలు ఈగలు చూసి చలించి పోయారు వెంటనే తన సొంత నిధులు కేటాయించారు దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ పాత రాయచోటి సాయి, మాభాష, వెంకట చలపతి మన్సూర్ ఇస్మాయిల్ వసంత రవిశంకర్ రెడ్డి గన్మెన్ రాజు ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్‌సిడిఎస్ రాయలసీమ జోన్ యూత్ కన్వీనర్‌గా జగదీశ్వర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** రెడ్డి కమిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ జోన్ యూత్ కన్వీనర్ గా పులివెందుల కు చెందిన చప్పిడి జగదీశ్వర్ రెడ్డి నియామకం కావడం జరిగింది. అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆలోచనలో భాగంగా రెడ్డి యువత అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే చర్యలో భాగంగా జగదీశ్వర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతలను అప్పగించినటువంటి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రెడ్డి బంధుమిత్రులను కలుపుకొని ప్రతి ఒక్క యువతి యువకుల కోసం నా వంతు కృషి చేస్తానని ఎటువంటి సమస్య ఉన్న వారి పరిష్కారం కొరకు ఉంటానని, యువత ఏ టైంలో నైనా ఎటువంటి సమస్య వచ్చిన 8886774770 కు ఫోన్ చేసి సంప్రదించవలసినదిగా జగదీశ్వర్ రెడ్డి తెలియజేశారు.

## చెర్లోపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ స్థాయిలో అందుతున్నాయో తెలియజేసే దానికి ప్రజలలో అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి పథకాలు వచ్చినప్పుడు చేయడానికి ప్రజలలో అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర చెర్లోపల్లి పంచాయతీలో ఈరోజు ఈ పథకం ప్రారంభమైనది భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 18 రకాల సంక్షేమ పథకాల గురించి చెర్లోపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఓబినేని ఈశ్వరయ్య గారి అధ్యక్షతన ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ గాదెల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కేశవరెడ్డి మరియు మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో 2047 సంవత్సరానికి అంతా అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దామని సంకల్పం తీసుకోవడం జరిగింది.మండల స్థాయి అధికారులు మరియు గ్రామ సచివాలయం సిబ్బంది చే గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో చేపడుతున్న పేదరిక నిర్మూలన, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మహిళా సాధికారత, వ్యవసాయ రంగంలో మెలుకువలు, హర్ ఘర్ జల్ పేరిట జనజీవన మిషన్, మహిళ మరియు శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వంటి వివిధ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ వాటి ద్వారా చేకూరే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. రాజు గుంట పంచాయతీలో కూడా కార్యక్రమం ప్రారంభమైనట్లు అధికారులు తెలియజేశారు.

## క్రిస్మస్ కానుకలు అందజేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మైదుకూరు రోడ్డు అన్వర్ హాల్ ఎదురుగా ఉన్న 19 వార్డుకు సంబంధించిన చర్చి నందు శనివారం క్రిస్మస్ సందర్భంగా 19 వార్డు ఇంచార్జ్ చాంద్ భాష (చాను) ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి ఒక్కొక్కరికి 1300/- రూపాయల విలువ చేసే సరుకులను క్రిస్మస్ కానుకగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద, ధనిక అన్న తేడా లేకుండా క్రైస్తవ సోదరులందరూ క్రిస్మస్ పండుగ జరుపుకోవాలనే కానుకలు అందజేస్తున్నామని వివరించారు. అందరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

**చెన్నూరు మేజర్ న్యూస్:** శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించి,తన జీవితమే ఒక సందేశంగా జీవించిన కరుణామయుడు అయిన యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నేడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీరం పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి,చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ యేసు క్రీస్తు శాంతి,కరుణ, సహనం,ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన వ్యక్తిని, అతని బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేస్తాయని అటువంటి ప్రేమ భావాన్ని,సేవా తత్పరతను బోధించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు మన పాఠశాలలో జరుపుకోవడంసంతోషకరమైన రోజుని వారు తెలియజేశారు.అనంతరం బీరం పాఠశాల డైరెక్టర్ స్వాతి,శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకి క్రిస్మస్ పండుగ అంటే చాలా ఇష్టమని ఎందుకనగా క్రిస్మస్ టైంలో శాంతి తాత వచ్చేస్తాడని మనం ఆశ్చర్యపోయే గిఫ్ట్ తెస్తాడని అందరిలో ఆనందం నింపుతాడని మంచి మనసుతో అందరిని మెప్పిస్తాడన్నారు.అలాగే ప్రేమకు ప్రపంచశాంతికి క్రీస్తు సందేశం సదా ఆచరణీయమని వారు తెలిపారు.పిల్లలు శాంతా క్లాస్,ఏంజెల్ డ్రెస్ లలో క్రిస్మస్ పాటలు పాడి డాన్సులు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాలుగు సంవత్సరాలలో జిల్లాకు ముఖ్యమంత్రి చేసింది శూన్యం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగు సంవత్సరాలలో జిల్లా కి చేదినిది శూన్యమని ఆయన చేసింది కేవలం జిల్లా పర్యటనలో ప్రజా సంఘాల నాయకులకు నోటీసులు ఇవ్వడం తప్ప అన్నారు.ఇలాంటి చర్యలు నియంత పాలనకు నిదర్శనమని డి ఓ ఎఫ్ ఐ కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు.ముఖ్యమంత్రి మూడు రోజుల జిల్లా పర్యటనల నేపథ్యంలో జమ్మలమడుగు లో ఇంటి వద్దకు వచ్చి పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారీ ప్రజా సంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు ఇచ్చి రావడం చూస్తే ఎంత అభద్రతా భావం కలుగుతుంది అని అన్నారు.ఈ లెక్క ప్రకారం జిల్లాకు ముఖ్యమంత్రి ఏమి చేయలేదు అనే కదా అన్నారు.ముఖ్యమంత్రి ఇన్ని సార్ల జిల్లా పర్యటనలలో కడప ఉక్కు గురించి ఒక్కసారి అయినా మాట్లాడాడ అన్నారు.జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించలేదు అన్నారు.ఉద్యోగాల నోటిఫికేషన్లు లేవు,జాబ్ క్యాలెండర్ లేదు అన్నారు.అధికారం లోకి వస్తే జాబ్ క్యాలెండర్,డిఎస్సీ ప్రతి ఏడాది ఇస్తామన్నారు ఆ హామీ ఏమైంది అన్నారు.కడప ఉక్కు కలగానే మిగిలిపోతున్నది అన్నారు.అంగన్వాడి వర్కర్స్ గత 12 రోజులుగా హక్కుల సాధన కోసం సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణం అన్నారు.హక్కులు అడుగుతారని,ప్రశ్నిస్తారు అని అభద్రతా భావంతో నియంత లాగా ముందస్తు అరెస్టులు,నోటీసులు ఇవ్వడం ఘోరం అన్నారు.రాజ్యాంగ వ్యవస్థలో వున్నామా లేకా రాచరిక వ్యవస్థలో వున్నామా అని ప్రశ్నించారు.ఇలా నియంత లాగా వ్యవహరించడం తో పక్క రాష్ట్రంలో ప్రజలు ముఖ్యమంత్రినే మార్చేశారు అన్నారు.ప్రజా సమస్య ల పై దృష్టి సారించాలని ఇలాంటి నిర్బంధలతో ఉద్యమాలను అనిచివేయాలని అనుకోవడం అవివేకం అన్నారు.

## రైతులు భూసార పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రైతులు తమ పొలాల్లోని మట్టినమున సేకరించి భూసార పరీక్షలు చేయించుకోవాలని జై కిసాన్ జంక్షన్ డిప్యూటీ మేనేజర్లు వరప్రసాద్ రాజశేఖర్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారము మండల కేంద్రమైన దువ్వూరు లోని జై కిసాన్ దినోత్సవం సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జై కిసాన్ మేనేజర్లు మాట్లాడుతూ జై కిసాన్ తరపున అన్ని రకముల పురుగు మందులతో పాటు గ్రోత్ మందులు గురించి రైతులకు వివిధ రకాల పంటల మీద సలహాలు సూచనలు అందజేశారు తప్పకుండా ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు భూసార పరీక్షలు కూడా జై కిసాన్ వారు ఉచితంగా చేయించబడును తెలిపారు కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్లు వర ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, భయపురెడ్డి, సుదర్శన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పుస్తకాల అందజేత



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమానికి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పుస్తకాలను పెద్దకొం డప్పు కాలనీ సచివాలయం కన్వీనర్ ప్రదీప్ మున్సిపల్ ఇంచార్జి శ్రీ వై. ఎస్. మనోహర్ రెడ్డి సార్ చేతులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైయస మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రానున్న 2024 సార్వత్ర ఎన్నికలలో విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె. సి ఎస్ ఇంచార్జి చంద్రమౌళి, కౌన్సిలర్ నరసారెడ్డి, కొండలరావు నాయకులు సంపత్, శ్రీరాములు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మూడు రోజుల పర్యటనలో భాగంగా వైయస్సార్ కడప జిల్లాకు విచ్చేసినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మైదుకూరు శాసనసభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి కలిశారు.గత రెండు రోజుల క్రితం రఘురామిరెడ్డిని సిఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని తాడేపల్లె కు వచ్చి కలిసి మాట్లాడాలంటే ఆయన వెళ్లి వచ్చినట్లు తెలుస్తోంది. అదేవిధంగా శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సిఎంను కలవడం చర్చనీయాంశమైంది. ఏదిఏమైనా తాను సిఎం ను కలవడం మర్యాదపూర్వకంగా కలిశానని అంటున్నారు. రెండు రోజుల్లో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేల టిక్కెట్ల విషయం ఒక కొలిక్కి రావచ్చని అందరూ చర్చించుకుంటున్నారు. అలాగే మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించినట్లు తెలిసింది. సోమవారం ముఖ్యమంత్రి మైదుకూరుకు మదీనా దస్తగిరి కుమారుని వివాహానికి వస్తున్నందున పర్యటనపై చర్చించినట్లు కార్యకర్తలు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి దర్శించుకున్న పంజం, శివ సాయి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం కే బుడుగుంట పల్లె పంచాయతీలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి దంపతులు , రైల్వే కోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి దంపతులు ఇరువురు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.కాగా రాబోవు 2024 నూతన సంవత్సరములో ప్రజలను సుఖసంతోషాలతో మెలిగి ,ఉండేటట్లు చూడాలని, శ్రీ వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నట్లు వారి ఇరువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సూరి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లిదండ్ల గ్రామంలో విక్షిత్ భారత్ సంకల్పయాత్ర

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లింగాల మండలం యందు 24 -12 - 2023 వ తేదీ నుండి 04 - 1 - 2024 వ తేదీ వరకు వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర జరుగునని కావున లింగాల మండల స్థాయి అధికారులు, మరియు గ్రామస్థాయి అధికారులు, అందరూ తప్పక పాల్గొనవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. (1)24-12-2023 వ తేది లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు జెడ్పిహెచ్ హైస్కూల్ వెలిదండ్ల గ్రామంలో జరుగునని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల అధికారులు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచ్, మండల స్థాయి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మదనపల్లె పట్టణంలోని శనివారం శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అప్పారావు వీధి హమాలీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చక్కెరి పొంగలి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బలిజపల్లి నందు గల శ్రీ సీతారామస్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ఏర్పాటుచేసి అంగరంగ వైభవంగా అలంకరణలు చేసి దేవాలయాన్ని ముస్తాబు చేయగా చిన్నమండెం గ్రామంలోని భక్తులు విరివిగా పాల్గొని శ్రీరామస్వామి కృపకు పాత్రులైనారు మరియు బలిజపల్లి ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఏర్పాట్లు బాగున్నాయని మరియు కోరిన కోరికలు తీర్చే కోదండ రాముని ఆశీస్సులు కళ్యాణి ప్రజలు సంతోషంగా పాల్గొన్నారు



## సిద్దవటంలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**సిద్దవటం మేజర్ న్యూస్:**మండలకేంద్రమైన సిద్దవటంలోని శ్రీసాయి హైస్కూల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిద్దవటం దిగువపేటలోని గ్రేస్ ప్రార్థనా మందిరం పాస్టర్ యోహాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులందరినీ వారి పాపముల నుంచి విముక్తి కలిగించడానికి ఏసుప్రభువు దివినుంచి భువికి దిగివచ్చారన్నారు. అప్పటి నుంచే క్రీస్తు శకం క్రీస్తు పూర్వము అనేవి ప్రారంభమైయ్యాయన్నారు. అందుకే మనందరం ఆయన జన్మదినోత్సవం రోజును క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆయన ఏస్తు ప్రభువు ప్రార్థనా గీతాలను పాడుతూ ప్రార్థనలు చేశారు. పాఠశాల కరస్పాండెంటు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలోని క్రైస్తవ సోదరులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రేవతిదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం....



**కమలాపురం మేజర్ న్యూస్:** పేద వర్గాలను రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మహాజన రాష్ట్ర సమితి పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యామవరం చంద్రశేఖర్ అన్నారు శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీగల్ అడ్వైజర్ ప్రభుత్వ పిపి రవీంద్రబాబు కమలాపురం నియోజకవర్గ సెంటర్లో పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజలు కూడా రాజకీయంగా ముందుకు వచ్చి తమ వాణిని వినిపించాలన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రెండోసారి కమలాపురం ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తానన్నారు

## టిడిపిలో పలువురి చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మునిసిపాలిటి 22 వార్డు కు చెందిన వైకాపా నాయకులు తెదేపాలో పుట్టా సుధాకర్ యాదవ్,పసలశ్యామ్,సాగర్,లాజర్,ప్రకాశం, నరసింహ, పెంచల్,వెంకటేష్, రాము,శివ వారి అనుచర వర్గం సుమారు 60 కుటుంబాలు పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై విసుకు చెంది తెలుగుదేశం ప్రభుత్వం అయితేనే అభివృద్ధి జరుగుతుంది అని మా పార్టీలో చేరడం జరిగినది.పార్టీలో చేరిన వారికి పార్టీ, నేను ఎప్పుడు అండగా ఉంటానని భవిష్యత్తులో పార్టీలో చేరిన వారందరికీ సమన్యాయం చేస్తానని అలాగే ఈ వార్డు అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు తో పాటు సీనియర్ తెదేపా నాయకులు,కౌన్సిలర్లు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పట్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి



**వేముల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఉదయం అనగా నేడు ఏర్పాటు చేస్తున్న అనంతపురం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ను ప్రతి ఒక్క పట్రా కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ శనివారం సాయంకాలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం అనంతపురం జిల్లా గార్లదిన్నే మండలం కల్లూరు ఆర్ యస్ గ్రామం మంజునాథ కళ్యాణ మండపం నందు అనంతపురం జిల్లా పట్రా సంక్షేమ సంఘం సమావేశంను రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సమావేశం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమం సంఘం రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,వివిధ జిల్లా ల అధ్యక్షులు నాయకులు కూడా పాల్గొంటారు అని అన్నారు.

## ఘనంగా హజరత్ ఖాదర్ వలీ గంధమహొత్సవం

**సిద్దవటం మేజర్ న్యూస్:**సిద్దవటం దిగువపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ హాజరత్ ఖాదర్ వలీ గంధమహొత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ట్రాక్టర్ లో పూలచాందిని అలంకరించి ఖాదర్ వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా వద్ద నుంచి జెండాను కడప -బద్వేలు ప్రధాన రహదారి గుండా ఊరేగించి మహబూబ్ శుభహాని దర్గా వద్దకు వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జెండాను ఖాదర్ వలీ దర్గాలో ప్రతిష్టించారు.



## వినియోగదారుల హక్కులకు చట్టపరంగా రక్షణ: జె.సి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** వినియోగదారుల హక్కులకు చట్టపరంగా రక్షణ ఉంటుందని ఇందుకు ప్రత్యేకంగా కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019ను ప్రభుత్వం రూపొందించిందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ స్పందనహాలులో జాతీయ వినియోగదారుల దినోత్సవం 2023 పురస్కరిం చుకొని ఈ కామర్స్ మరియు డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారుల రక్షణ అంశంపై జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడం కోసం అలాగే వారి హక్కులను గుర్తు చేయడం కొరకు ప్రతి ఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. వినియోగదారుని హక్కుల పరిరక్షణలో వినియోగదారుల రక్షణ చట్టం 2019 ఒక మేలి మలుపు. ఈ చట్టం ప్రకారం.. అవసరాల కోసం వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేసేవారిని కన్స్యూమర్స్ లేదా వినియోగదారులు అంటారు. వస్తుసేవల కోసం ఎలక్ట్రానిక్ విధానం, టెలిషాపింగ్, డైరెక్ట్ సెల్లింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ వంటి ఆన్ లైన్, ఆఫ్లైన్ విధానంలో లావాదేవీలు చేయవచ్చు. మోసపోయిన వినియోగదారులకు సాధ్యమైనంత సత్వర న్యాయాన్ని అందించడానికి... అలాగే ఈ కామర్స్ లావాదేవీల వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించడానికి కొత్త చట్టంలో వెసులుబాటు ఉంది. కానీ ఈ విషయం చాలామందికి



తెలియదు. అందుకే ఎలాంటి కొనుగోళ్లు, లావాదేవీలు చేసినప్పుడు అయినా వినియోగదారులు బిల్లులను తప్పనిసరిగా సేకరించాలి. వారంటీ, గ్యారంటీ ద్వారా లబ్ధి పొందాలనుకునేవారు ఇన్వాయిస్, ఇతర బిల్లులను చూపించాల్సి ఉంటుంది. వస్తుసేవల గురించి పూర్తి సమాచారం పొందే హక్కు, వస్తుసేవల నాణ్యతకు భరోసా ఇచ్చే హక్కు, సమస్యలకు పరిష్కారాన్ని కోరే హక్కు, వినియోగదారుల విద్యా హక్కు, జీవితానికి హాని కలిగించే వస్తుసేవల నుంచి రక్షణ పొందే హక్కు వంటివన్నీ వినియోగదారుల హక్కులలో భాగంగా ఉంటాయని వీటిపై వినియోగదారులు, విద్యార్థులు అందరూ కూడా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి శివరాం మూర్తి, డి ఎం హెచ్ వో డాక్టర్ కే కొండయ్య, విద్యాశాఖ అధికారులు, ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసనను అడ్డుకున్న పోలీసులు

**-సాయినాథ్ శర్మ రైతులను హౌస్ అరెస్ట్**

**-రోడ్డుపై బైఠాయించి ఆందోళన**

**-సీఎం వద్దకు రైతులను తీసుకువెళ్తామని హామీ**

**కమలాపురం మేజర్ న్యూస్:**కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వద్దకు ఇక్కడి పరిస్థితులను వివరించేందుకు రైతులతో కలిసి వెళుతున్న తెలుగు నాడు ప్రజాసేవ సమితి అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మను కమలాపురం పోలీసులు అడ్డుకున్నారు. శనివారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. కడపకు శనివారం మధ్యాహ్నం విచ్చేసిన ముఖ్యమంత్రి దృష్టికి కమలాపురం నియోజక వర్గ కరువు పరిస్థితులు తీసుకెళ్లడానికి సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో రైతులు భారీ ఎత్తున కమలాపురం మండలం రామాపురం నుంచి బయల్దేరారు. అయితే శాంతి భద్రతల సమస్య వస్తుందని భావించిన పోలీసులు ముందస్తు చర్యలలో భాగంగా కమలాపురం సబ్ ఇన్స్పెక్టర్ హృషి కేశవరెడ్డి ఆధ్వర్యంలో పోలిసులు సాయినాథ్ శర్మ ఉన్న రామాపురం కు చేరుకొని అక్కడే ఉన్న రైతులను అడ్డుకొని ముఖ్యమంత్రి వద్ధకు నిరసనకు వెళ్లకుండా చేశారు. ఎస్ ఐ హృషి కేశవరెడ్డి, పోలీసులు సాయినాథ్ శర్మ కు 41 నోటీసుఇవ్వడానికిరాగా ఆయన నోటీసును తిరస్కరించి నిరసన కార్యక్రమానికి బయల్దేరారు. రోడ్ కు అడ్డంగా



కూర్చున్న సాయినాథ్ శర్మ ను కమలాపురం పోలీసులు బలవంతంగా లాగి జీప్ ఎక్కించే ప్రయత్నం చేయగా రైతులు పోలీసుల చర్యలను నిరసిస్తూపోలీసు జీప్ ను అడ్డుకున్నారు. పోలీసులకు రైతులకు తోపులాట జరగడంతో రోడ్ లో చాలా దూరం వాహనాలు నిలిచిపోయాయి. అంతలోనే కమలాపురం.సబ్ ఇన్స్పెక్టర్ హృషి కేశవరెడ్డి పోలీసు ఉన్నతాదికారులతో మాట్లాడి రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడానికి తాము కృషి చేస్తామని రైతులను ముఖ్యమంత్రి వద్దకు తాము తీసుకెళ్తామని గట్టి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. పోలీసులు రేపటి లోగా ముఖ్యమంత్రి తో కలిపించాలని లేకుంటే తాము 25 నఇడుపులపాయని ముట్టడిస్తామని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గంలోని భారీ సంఖ్యలో రైతులు, రైతుకూలీలు పాల్గొన్నారు.

## మదనపల్లి మహిళ హత్య కేసులో వీడిన మిస్టరీ..

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి సిటిఎం రోడ్డు తట్టివారిపల్లి చెరువు మొరవలో అనుమానస్పదస్థితిలో మృతి చెందిన మహిళది హత్య కేసుగా పోలీసులు నిర్ధారించడంతో కేసులో మిస్టరీ వీడింది. ప్రియుడే ఆమె పాలిట కాలయముడై బండరాయితో కొట్టి చంపాడని పోలీసులు తెల్చారు. హంతకుడిపై అట్రాసిటీ, హత్య కేసులు నమోదు చేసి నిందితుడిని శనివారం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి సీఐ ఎన్.శేఖర్ మీడియాకు తెలిపిన వివరాలు.మదనపల్లి సిటిఎం రోడ్డు, తట్టివారిపల్లె చెరువుకట్ట వద్ద ఈ నెల 13న గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో చనిపోయిన మృతదేహం లభ్యమైందన్నారు. వెంటనే ఎస్ఐతో కలసి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం మృతదేహానికి స్పాట్ పిఎం నిర్వహించి అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద లభించింది ఆధారాలతో నిమ్మనపల్లి మండలం తవళం పంచాయతీ ముతకన బండకు చెందిన సుబ్రహ్మణ్యం భార్య కత్తి భూదేవి(44) గుర్తించి తమదైన స్టైల్ లో విచారణ చెప్పడంతో నిందితుని ఆచూకీ లభించింది అన్నారు. భూదేవి తన భర్త చనిపోవడంతో ఊరు వదిలి మదనపల్లికి వచ్చి గుజిరి వేరు కొంటుండేదన్నారు. ఈ క్రమంలో కురబలకోట మండలం, తెట్టు పంచాయతీ దొమ్మన్న బావికి చెందిన ఎనమల శ్రీనివాసులు(36) మదనపల్లిలో గుజిరి వేరు కొంటుండగా భూదేవికి పరిచయం కావడంతో ఇద్దరు సహజీవనం చేసేవారన్నారు. కాగా ప్రియుడు శ్రీనివాసులును కాదని మరొకరితో భూదేవి మాట్లాడటం జీర్ణించు కోలేక స్థానిక తట్టివారిపల్లి చెరువు వద్దకు 15 రోజుల క్రితం భూదేవిని తీసుకెళ్లి మరొకరితో మాట్లాడుతున్న విషయాన్ని నిలదీయడంతో ఇద్దరు గొడవపడి పరస్పర దాడులు చేసుకున్నారని చెప్పారు.

## పల్లె పల్లెకు రితీష్ రెడ్డి

## పాదయాత్రకు అనూహ్య స్పందన

**అట్లూరు, మేజర్ న్యూస్:** బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థి రోశన్నలు చేపట్టిన పాదయాత్ర శనివారానికి 17 రోజుకు చేరుకుంది. వేమలూరు క్యాంపు నుండి కామసముద్రం, వరదరాజు పల్లె, కోనరాజుపల్లె, మాడపూరు, కుమ్మరోపల్లి, గొడుగునూరు క్యాంప్ వరకు సుమారు 15 కిలోమీటర్లు నడిచి బద్వేల్ మండలంలోకి చేరింది వేమలూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణరెడి మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, అరవ.శ్రీనివాసులు రెడ్డి, బొవిల్ల.నందగోపాల్ రెడ్డి, అమర్నాథరెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, రొండా చంద్రశేఖరరెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, ల ఆధ్వర్యంలో భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ పాదయాత్రకు మైదుకూరుఅసెంబ్లీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, కడప అసెంబ్లీ అభ్యర్థి అమీర్ బాబు లు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్తికాయల సునీత యాదవ్, రంతు, మాచునూరు లక్ష్మీదేవి, మాచునూరు చెంచి నాగిరెడ్డి, రాజారెడ్డి, చెంచుసుబ్బారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, గురు ప్రసాద్ రెడ్డి, జై కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి, సంజీవ్, కాసల అయ్యవారయ్య, శివ, ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ తదితరులు పాల్గొన్నారు




# అభివృద్ధికి చిరునామా పులివెందుల మున్సిపాలిటీ

**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో, పౌర సేవలు అందించడంలో, అభివృద్ధికి చిరునామాగా పులివెందుల మున్సిపాలిటీ నిలవడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజా ప్రతినిధులు మరియు అధికారులకు మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం నందు మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పురపాలక సంఘం 2023-24 సవరించిన బడ్జెట్ మరియు 2024-25 బడ్జెట్ అంచనా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణ పరిధిలో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి పనుల వివరాలను, మున్సిపాలిటీ బడ్జెట్ ప్రారంభ నిల్వ, మూలధనపు ఖర్చులు సాధారణ ఖర్చులు మరియు మూలధనపు రాబడి, సాధారణ రాబడి వంటి వివరాలను గణాంకాలతో వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అయినటువంటి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సంక్షేమాన్ని మరియు సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూనే మున్సిపాలిటీ ఆదాయాలను పెంపొందించే చర్యలను చేపట్టాలని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మరియు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ అవకాశాన్ని చేజార్చిన ఎమ్మెల్యే రాచమల్లు

**- టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్**

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు ప్రజలు ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతులారా నాశనం చేసుకున్నారని టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధి చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే సిద్ధమైతే తెలపాలన్నారు. జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ప్రొద్దుటూరు లో అధికార పార్టీ ఎమ్మెల్యేగా వుండి ప్రభుత్వం అధికారంలో ఉండగా చేసింది శూన్యమన్నారు. ప్రజలు అధికారాన్ని కట్టబెడితే ప్రొద్దుటూరును అభివృద్ధి చేయకపోగా అసాంఘిక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారని విమర్శించారు. ఎమ్మెల్యే దృష్టి అభివృద్ధి మీద కాకుండా అసాంఘిక కార్యక్రమాలైనా మట్కా గుట్కా పేకాట గంజాయి క్రికెట్ బెట్టింగ్ పై వుందన్నారు. వైసీపీ హాయంలో విచ్చలవిడిగా అవినీతి జరిగిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందన్నారు. పోలీసుల పైన, ప్రతిపక్షాల పైన, దాడులు చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు అన్నారు. ప్రొద్దుటూరు కి తెప్పిస్తానన్న మెడికల్ కాలేజీ పరిశ్రమలు సంవత్సరానికి 500 కోట్ల నిధులు తేలేకపోవడంతో నీ అసమర్థతను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వాస్తవాలు ప్రొద్దుటూరు ప్రజలకు మనం మాట్లాడే ప్రతి మాట లైవ్ లో చూపిస్తామని అన్నారు. ఎమ్మెల్యే అబద్ధాలతో ప్రొద్దుటూరు ప్రజలను ఎన్నాళ్లు మోసం చేస్తావని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో ఎవరికి టికెట్ ఇస్తే ఎమ్మెల్యే కు ఒరిగేదేమిటో తెలిపాలన్నారు. బీసీలపై ప్రేమ కపట ప్రేమ ఉన్న ఎమ్మెల్యే ఆయన పుట్టినరోజు ఫ్లెక్సీలలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మున్సిపల్ ప్రథమ మహిళ భీమునిపల్లి లక్ష్మీదేవి ఫోటో లేకుండా ఫ్లెక్సీలు వేయించుకున్న తమరు ఇదేనా బీసీల పై మీకున్న ప్రేమ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంచి ఆలోచనలతో రాజకీయం చేయాలని అలా లేని పక్షంలో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తామని అన్నారు. 2024 ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వస్తుందని ప్రజలు నమ్మకముంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో తన మార్క్ అభివృద్ధి చుపెడత అన్నారు.




## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# కడప జిల్లా అభివృద్ధి పట్టని జగన్ గో బ్యాక్

**-శిథిలావస్థకు చేరుకున్న శిలాఫలకాలు**

**-ఆందోళన చేసిన అఖిలపక్ష నేతల అరెస్టు**

**-ముందస్తు అరెస్టులు హేయమైన చర్య**



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** కడప జిల్లా సమగ్ర అభివృద్ధిని విస్మరించి ప్రజా కంఠకంగా మారిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన వల్ల ఒనగూరేదేమీ లేదని జగన్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద నుండి కోటిరెడ్డి సర్కిల్ వద్ద జగన్ పర్యటనను అడ్డుకునేందుకు ర్యాలీగా పోతున్న అఖిలపక్ష నాయకులను అరెస్ట్‌చేసి చింతకొమ్మదిన్నె పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, టిడిపి రాష్ట్ర నాయకులు బి హరి ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎస్ ఏ సత్తార్,బి.ఎస్.పి గుర్రప్ప, సి ఆర్ వి ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ తరతరాలుగా దగాపడ్డ, వెనకబడ్డ కడప జిల్లా నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిందని శాశ్వత పరిష్కారానికి నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడంతోపాటు జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజ నిక్షేపాల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే తన తండ్రి చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా సమగ్ర అభివృద్ధిని పరిపూర్తి చేసే బాధ్యత తీసుకుంటారని చెప్పి ఆచరణలో అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. కడప జిల్లా ప్రజల ఆకాంక్ష ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై నాలుగు పర్యాయాలు శిలాఫలకాలికే పరిమితమయ్యాయి తప్ప ఆచరణలో నిర్మించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో జగన్ పాలనలో చిత్తశుద్ధి లోపించింది అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో వేల ఎకరాల భూములు రైతులు పేదల నుండి బలవంతపు భూసేకరణ చేపట్టినప్పటికీ పట్టమని పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్క పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేకపోయారన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా మూతబడ్డ చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ, పొద్దుటూరు పాలకేంద్రం తెరిపించలేకపోయారన్నారు. ఐటీ పార్కు, మహిళా డైరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆపరాల్ పార్కు, టెక్స్టైల్ హబ్, హార్టికల్చర్ హబ్ ఊసే లేదన్నారు. కృష్ణా జలాలను తరలించే గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, కేసీ కెనాల్, వెలుగొండ రెండో దశపరులు, పంట కాలువల నిర్మాణం నిధుల లేమితనంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి అన్నారు. మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడంతో ప్రాజెక్టులు తెగిపోయి సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి పురోగతి లేదన్నారు. సకాలంలో వర్షాలు రాక, పంట కాలువలు పూర్తికాక అరాకొరగా వేసిన పంటలను అకాల వర్షాలు పొట్టన పెట్టుకుంటున్నాయన్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల వరస నష్టాలతో రైతన్నలు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని వారు ఆపోయారు. కడప - బెంగళూరు,ప్రొద్దుటూరు - కంభం రైల్వే మార్గం, కమలాపురం, భాకరాపేట ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయలేకపో యారు అన్నారు. కడప-తిరుపతి రహదారి విస్తరణ, పడిపోయిన బ్రిడ్జిలు, కల్వర్టులు, గ్రామాల్లో దెబ్బతిన్న రహదారులు సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మత్తులకు నోచుకోవడం లేదన్నారు. యోగివేమన యూనివర్సిటీ, సి పి బ్రౌన్ గ్రంథాలయం ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్, కాలేజీలు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసిన హజ్ హౌస్ నిరుపయోగంగా వదిలేశార న్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పూర్తి అయిన టిట్కో ఇల్లు కేటాయించకపోవడంతో అద్దలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు నోటీసులు అరెస్టులు ప్రజాస్వామికమనే రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో యం.వి సుబ్బారెడ్డి, బసిరున్నిసా, జి వేణుగోపాల్, కే సి బాదుల్లా, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఆసిఫ్ ఖాన్, దస్తగిరి, జి.వలరాజు, సావంత్ సుధాకర్, మునేయ్య, బ్రహ్మం, ఆర్ బాబు, శివ, తేజ, కొండయ్య, పక్కెరప్ప తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రాకతో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకుల కు ముందస్తు నోటీసులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**సిఎం వైఎస్ జగన్ శనివారం కడప పర్యటన సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్ రెడ్డి కి పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గొరిగెనూరు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సొంత జిల్లా పర్యటన కు వచ్చిన ప్రతిసారి పోలీస్ ల ముందస్తు నోటీస్ లు అరెస్ట్ లు చేయడం వైసిపి ప్రభుత్వం నియంకృత ధోరణికి పరాకాష్ట అని ఇది ప్రజాస్వామ్యమా లేక నియంత్రత పాలన అని మండిపడ్డారు. సీఎం జగన్ సీమ ప్రజలకి ఇచ్చిన హామీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తానని నేటికీ నాలుగు సంవత్సరాలు అవుతున్నా కనీసం ప్రహరీ గోడ కూడా పూర్తి చేయకుండా , కరువు ప్రాంత ప్రజలను పట్టించుకోకుండా , ప్రశ్నించే గొంతు లను ఇలా అక్రమ నోటీస్ లు అరెస్ట్ లు చేసి ఎన్ని రోజులు పరిపాలన చేస్తారని ప్రశ్నించారు నిరుద్యోగ యువత కి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా 2 లక్షల ఉద్యోగాల బర్తి చేసి యువతను ఆదుకుంటానన్న జగన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అంటూనే మాట తప్పి నాలుగు సంవత్సారాలు యువతను నటేట ముంచుతున్నారని రానున్న రోజుల్లో జగన్ రెడ్డి ని గద్దె దించడానికి యువత ఎదురు చూస్తుంది అని హెచ్చరించారు.

# పొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెంట్ బోర్డ్ మెంబర్ చలపతిరావు కు సన్మానం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గుంతకల్ డివిజన్ పొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెంట్ బోర్డ్ మెంబర్ గా ఎంపికైన ఎర్ర దాసరి చలపతిరావుని శాలువా కప్పి, పూలమాల వేసి చాలా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగుడైన వై. చలపతిరావు ను పొద్దుటూరు రైల్వే స్టేషన్ బోర్డు కన్సల్టెంట్ బోర్డ్ మెంబర్ గా నియమించడం ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాజా మొహిదీన్, ప్రధాన కార్యదర్శి రషీద్ ,యదార్థుడు, ముబారక్ కొండమ్మ , మహేష్ కుమార్, లక్ష్మీదేవి ఇతరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మద్దతు పలికిన జనసేన నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :**పట్టణంలో అంగన్వాడీ కార్మికులు చేస్తున్న నిరసనకు ప్రొద్దుటూరు నియోజకవర్గం జనసైనికులు అంగన్వాడీ ఉద్యోగులతో పాటూ శనివారం నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు జనసేన నాయకులు జలాన్ బాషా మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు అంటే మన కుటుంబసభ్యులతొ సమానమని వారు చేస్తున్న డిమాండ్లలొ ప్రతిదీ వారి హక్కు, వారి అభ్యర్ధనను ప్రభుత్వం బేషరతుగా అంగీకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో జిలాన్ బాషా, ప్రసాద్ రామాజీ, లక్ష్మణ్ సింగ్ మరియు అనేక మంది జనసైనికులు పాల్గొన్నారు.

# మనల్ని బ్రతికించే వృత్తిని నమ్ముకున్న వాడే రైతు




**రాయచోటి,మేజర్ న్యూస్:** మనమందరం బ్రతకటానికి ఏదో ఒక వృత్తిని ఎన్నుకుంటాం. కానీ మనల్ని బ్రతికించే వృత్తిని ఎన్నుకున్నవాడే రైతు అని అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఆర్. చెన్న కృష్ణ అన్నారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంలో, నష్టపరిహారాన్ని రైతులకు అందించడంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలకు మంచిన ప్రభుత్వం ఏది ఉండదని చెప్పారు. రైతు ద్రోహి పార్టీలు రాష్ట్రంలో పుట్టగొడుగలా పుట్టుకొచ్చాయని, దాని ఫలితమే రైతులకు అన్ని విధాల అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో రైతు ద్రోహి అన్ని పార్టీలు కనుమరుగై పోతాయని ఆయన తెలిపారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఎగువ అబ్బవరం గ్రామ లోని ఓ పొలంలో ట్రాక్టర్ తోలుతూ కనిపించిన ఆయన నేటి దినపత్రిక సూర్య విలేకరితో మాట్లాడుతూ అన్నదాత లందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయంలో మాడల్స్

**పులివెందుల మేజర్ న్యూస్ :**పులివెందుల మండలం పరిధిలోని ర్.తుమ్మలపల్లి గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు వినూత్న పద్ధతిలో అదనపు ఆదాయాన్ని పొందాలంటే ఏటీఎం మోడల్ వేసుకోవాలని అన్నారు పులివెందులలోని ర్.తుమ్మల పల్లి గ్రామంలో లక్ష్మీదేవి,సాయి గంగ ఏటీఎం మోడల్ లో బెడ్లు రూపంలో వేసి ఆకుకూరలు,కూరగాయలు, గడ్డ జాతి, తీగజాతి, పెట్టించడం జరిగింది. ఈ మోడల్ ఉద్దేశం 15 రోజుల నుండి ఆకుకూరల నుండి ఆదాయం రాయడం గడ్డ జాతి కూరగాయల నుండి రైతుకు నిరంతరం ఆదాయం తీసుకోవచ్చని పెట్టించడం జరిగింది. లింగాల మండలం పరిధిలోని అక్కుల గారి పల్లి గ్రామంలో యశోద అనే సభ్యురాలకు వర్షాధార భూములు వర్షా బావ పరిస్థితులను తట్టుకొని పంటలు పండించుకునేలా మూడు అడుగుల ఒక్క కంది, ఆముదం, వాటికి చుట్టువైపులాఒక్క అడుగు దూరంలోమొటిక, సజ్జ,అనప, అలసంద పెట్టించడం జరిగింది. వాటి ఉద్దేశం వర్షం తక్కువైనా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ఘన ద్రవ కషాయాలతో పంటలను పండించవచ్చని వారు తెలియజేసి మోడల్ పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ జయ నాయక్ ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స్ పద్మావతి,లక్ష్మి విజయ, ముని లక్ష్మి,సుశీల,శోభారాణి,యశోద, సాహితి,చంద్రకళ,జయలక్ష్మి, గంగాభవాని,శశికళ, అరుణ,రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ప్రతిపక్షంలో ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసారని 10రోజులుగా అంగన్వాడి కార్యకర్తల సమ్మె చేపట్టారని ప్రభుత్వం ప్రభుత్వం ముద్దు నిద్ర వేడి వారికి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో గత 12 రోజుల నుండి జరుగుతున్న అంగన్వాడి సమ్మెలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల. శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాములు. బ్రహ్మానంద రెడ్డి,సమసమాజం సమితి వెంకట స్వామి సంఘీభావం తెలిపారు పాటలు పాడి నిరసన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన తల మీద చెయ్యి పెట్టి నేను విన్నాను నేను ఉన్నాను మీ జగనన్న వస్తే మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తాను అని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరం పూర్తయిన కనీసం ఇప్పుడున్న ధర కనుగుణంగా అంగన్వాడి కేంద్రాల అద్దెలు,గ్యాస్ ఫోక్ సామాను సంబంధించిన వాటి కూడా ఒక్క రూపాయి పెంచిన దాఖలు లేవన్నారు అంగన్వాడి ఆయాలుగా టీచర్లుగా 40ఏళుఏండ్లు పని చేశాక గ్రాడ్యుటిని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు మాకు గౌరవ వేతనం కాదు కనీస ఇవ్వాలన్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించి 26 వేల రూపాయలు జీతాలు పెంచాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మి దేవి,భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో వెలుగులోకి సృజనాత్మక శక్తి

**- జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి ఎగువ అబ్బవరం వద్ద కల అర్చన విద్యాసంస్థలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ సైన్స్ పండగ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉండాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. అనంతరం పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూగురువుల పైనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చన్నారు. అనంతరం అర్చన విద్యా సంస్థల డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీసేందుకు, సైన్స్ పై ఆసక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని, జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవటమన్నారు. ఏ పి జె అబ్దుల్ కలాం, సర్ సి వి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మార్గదర్శనం చేయాలని సూచించారు. అనంతరం సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండలానికి 3 చొప్పున 30 మండలాల నుండి 90 ప్రాజెక్టులు వచ్చాయన్నారు. వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపనున్నట్లు చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులకు, వారి గైడ్ టీచర్లకు ఉచిత భోజనం, వసతి కల్పించిన మదన్ మోహన్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశం అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను డీఈవో,ఇతర విద్యాశాఖాధికారులు పరిశీలించారు. ప్రాజెక్టుల విశేషాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహా రెడ్డి, డిసిఇబి సెక్రటరీ నాగ మునిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు రాజా రమేష్, పిఎస్టియు నాయకులు జక్రియ భాష, జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రకాష్ రెడ్డి, జిల్లా అసోసియేట్ సైన్స్ ఆఫీసర్ రామచంద్ర, అప్కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, కలాం విజన్ డైరెక్టర్ వినయ్ కుమార్, అప్కాస్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, అర్చన విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అరెస్టులు చేయించడం దుర్మార్గం

**-డిఎంకె విద్యార్థి విభాగం అధ్యక్షులు సుబ్బరాయుడు..**



**కడప మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని సొంత జిల్లా పర్యటనలో కూడా కలువనీయకుండా చేయడం పోలీసు అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్యని డిఎంకె విద్యార్థి యువజన విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వలసి గాండ్ల సుబ్బరాయుడు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఉదయం 5.30 గంటలకు సుబ్బరాయుడుని అరెస్టు చేసి స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువజనుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే తప్పేమిటిని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం వద్దా తాకట్టుపెట్టి నేడు ముఖ్యమంత్రి అభివృద్ధి అంటూ కొంగ జపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని కలవకుండా ఉద్యమకారులను, ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు

# సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకి ఘనస్వాగతం పలికిన దొమ్మల పాటి

మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట మాజీ ఎంపీ,ఎమ్మెల్యే పాల కొండ్రాయుడు తనయుడు సుగవాసి బాల సుబ్రమణ్యం శనివారం మదనపల్లికి విచ్చేశారు. ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ నియోజకవర్గ కార్యాలయం నందు సాదర ఆహ్వానం పలికి తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పరిస్థితులపై చర్చించారు. అదేవిధంగా వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు చలపతి నాయుడు,మదనపల్లి నియోజకవర్గం యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,దొమ్మలపాటి చాణక్య తేజ్ మరియు మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సుగవాసి సుబ్రహ్మణ్యంతో షాజహాన్ భాషా భేటీ

మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి,మాజీ ఎంపీ,ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి సుబ్రహ్మణ్యం శనివారం మదనపల్లి పర్యటనకు విచ్చేసి పలువురు టిడిపి – జనసేన నాయకులను కలుసుకున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా నివాసానికి వెళ్లి ఆయన క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం నియోజక వర్గంలో రాజకీయ పరిణామాలపై,టిడిపి బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై వారు కాసేపు చర్చించారు. వచ్చే ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు స్థానంతో పాటు మదనపల్లి శాసనసభ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎందుకు ఇప్పటినుండే కష్టపడి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,షంషీర్,నవీన్ చౌదరి,సీడ్స్ మల్లికార్జున నాయుడు,తుమ్మగింజల వెంకటేష్,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై యశస్వి అక్రమ అరెస్టు అన్యాయం



**చెన్నూరు మేజర్ న్యూస్:** ఎన్నారై బోద్దులూరు యశస్వి అరెస్టు దుర్మార్గమని చెన్నూరు ఐటీడీపీ ఛాంపియన్ యమల మణికంఠ అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమెరికాలో సాఫ్టువేరు ఇంజనీరుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూ భార్యాపిల్లలతో నివసిస్తున్న యష్ అనారోగ్యంతో ఉన్న తన తల్లిని పరామర్శించడానికి హైదరాబాద్ విమానాశ్రయంలో దిగగానే జగన్ రెడ్డి ప్రభుత్వం అతనిని దుర్మాగంగా అరెస్ట్ చేసి మంగళగిరి డిజిపి ఆఫీసుకు తరలిస్తున్నది జగన్ రెడ్డి నియంత పాలనకు నోదర్శమన్నారు.విదేశాల్లో ఉండి కూడా రాష్ట్రం పట్ల బాధ్యతగల పౌరుడిగా,నిత్యం రాష్ట్రంలో జరిగే పరిణామాల మీద తన అభిప్రాయాల్ని సోషల్ మీడియాలో నిర్భయంగా వెలిబుచ్చే యష్ పైన వైసిపి ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. నిరంతరం ఇండియాలో ఉన్న అతని కుటుంబసభ్యుల్ని వేధిస్తోందని ఇంతకు మునుపు కూడా వైసిపి కార్యకర్తలు అతని ఇంటి మీద దాడి చేసి కుటుంబాన్ని భయభ్రాంతుల్ని గురి చేశారని ఒక ఎన్నారై స్వేచ్ఛగా తన అభిప్రాయాల్ని వెల్లడించే హక్కుని కాలరాసి అదేదో రాజద్రోహ నేరంలాగా ఎయిర్పోర్టులో దిగగానే అరెస్ట్ చేయాలనే దుర్బుద్ధి జగన్ ప్రభుత్వ దుర్మార్గాన్ని సూచిస్తోందని ఇటువంటి అప్రజాస్వామిక నిర్బంధాన్ని ఖండిస్తున్నానని యష్ భద్రత పట్ల ఈ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి వెంటనే విడుదల చేయాలన్నారు.

## కలసపాడు సెయింట్ ఇంటోనీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు....



**కలసపాడు మేజర్ న్యూస్ :**కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను పాఠశాల కస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మరియు చిత్తా, ప్రభావతి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీస్తు జననంతో ప్రపంచం రెండు విధాలుగా తయారైందని, క్రీస్తుపూర్వం, క్రీస్తు శకం, అనే విధంగా మార్పు చెందిందని వారు తెలిపారు. అనంతరం క్రీస్తు పుట్టుక నాటికను చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం శాంతా క్లాస్ వేషధారణలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం చక్కటి ఆత్మీయ విందును విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల అధ్యాపక బృందానికి అందరికీ అందించారు.

## పిసిసి జూమ్ మీటింగ్‌లో అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు



**రాయచోటి, మేజర్ న్యూస్:**జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను,మండల,పట్టణ పార్టీ కమిటీలను, అనుబంధ విభాగాల కమిటీలను,వెంటనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం అన్నారు.జిల్లా,నగర,పట్టణ,మండల కమిటీల సమావేశాలు .ప్రతి నెలా జరపాలని కొద్ది మంది కన్వీనర్లను మార్పులు, చేర్పులు చేయాలని,అసెంబ్లీ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యుల పని తీరును సమీక్షించాలని పెండింగ్ ఉన్న అనంతపురం, కడప, చిత్తూరు, రాయచోటి.. నగర కమిటీలను వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని ఆయన ఆదేశించారు. శనివారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం విజయవాడలోని రత్నం భవనం నుంచి కాంగ్రెస్ 'జూమ్ మీటింగ్ 'సమావేశాన్ని నిర్వహించారు. అంగన్ వాడీల ఆందోళనలకు పూర్తి అండగా నిలవాలని,ఇండియా కూటమితో ఉన్న సిపిఐ, సిపిఎం లతో ను బిజేపీని, బిజేపీని బలపరిచే రాజకీయ పక్షాలన వ్యతిరేకించే ప్రజాస్వామిక, హక్కుల సంఘాలు, ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రైస్తవ మైనార్టీ,సంఘాలతోను కలిసి పనిచేయాలని చెప్పారు.ఎపిసిసి పొలిటికల్ అఫైర్స్ కమిటీ,కో ఆర్డినేషన్ కమిటీ నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలోడిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వార్డు, గ్రామ, మండల, జిల్లా అన్ని విభాగాల నాయకులందరూ కష్టపడి పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## గెలుపు గుర్రాలకే టిడిపి అభ్యర్థి టికెట్

**-టీడీపీ యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి**

ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ నియోజకవర్గంలో ఎవరయితే గెలుస్తారో వారికే టీడీపీ అభ్యర్థి టికెట్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సర్వే చేయించుకొని గెలుపు గుర్రాలకే టికెట్టు కేటాయిస్తారని తెలుగుదేశం పార్టీ యువనాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు . నెహ్రూ రోడ్డులోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ గత 10 రోజులుగా టీడీపీ టికెట్ వ్యవహారంలో పందేలు జోరుగా జరుగుతున్నాయని, దీనిని ఎవరు ప్రోత్సహిస్తున్నారో తెలియడం లేదని, దయచేసి ఈ వ్యవహారాన్ని మానుకోవాలన్నారు. టీడీపీ సర్వేలో ఎవరయితే బలమైన అభ్యర్థి అని తెలుస్తుందో వారికే టికెట్ కేటాయిస్తారని అన్నారు. ఇటివల డీలా వద్ద వరద అంటూ ఫేక్ న్యూస్



వచ్చిందని, ఇది అవాస్తవం అన్నారు. బలమైన అభ్యర్థులను గుర్తించి వారికే టికెట్ కేటాయిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఘంటసాల వెంకటేశ్వర్లు, కొండయ్య. గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మున్న తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి



**కమలాపురం, మేజర్ న్యూస్:**రామాపురం మహా పుణ్యక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తాదులు క్షేత్రాన్ని దర్శించుకున్నారు. పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తాదులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజాము నుంచే రామాపురం పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి మొదలైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, క్యూ లైన్ లు, త్రాగునీటి సౌకర్యం తది వసతులను సాయినాథ్ శర్మ కల్పించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం మోక్ష నారాయణుని భక్తాదులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహావిష్ణువు స్వరూపుడైన మోక్ష నారాయణ స్వామిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. గరుడ సేవ కార్యక్రమం కనుల పండుగ నిర్వహించారు. క్షేత్రంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని, శ్రీ సంజీవిని మూలిక సహిత వీరాంజనేయ స్వామి మూలవిరాట్టులను భక్తులు దర్శించుకున్నారు. సాయినాథ్ శర్మ దంపతులను ప్రధాన అర్చకులు ఆశీర్వదించారు. గరుడ వాహనంపై మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని మాడ వీధుల గుండా ఊరేగించారు. పవిత్రమైన ముక్కోటి ఏకాదశి నాడు శ్రీరామాపురం మహా క్షేత్రాన్ని జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివచ్చి దర్శించుకున్నారని వారందరికీ తప్పకుండా మోక్ష నారాయణ స్వామి ఆశీస్సులు ఉంటాయని కాశీభట్ల సాయినాథ్ శర్మ తెలిపారు. ఉత్సవాల విజయవంతంగా సేకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు..

## రాధాకృష్ణ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం



**కమలాపురం మేజర్ న్యూస్:** శ్రీ రాధాకృష్ణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనంకు శ్రీ రాధాకృష్ణ లను భక్తులు దర్శించుకున్నారు, కమలాపురం పట్టణంలోని రైల్వే గేట్ సమీపాన వెలసిన శ్రీ రాధాకృష్ణ ఆలయంలో ఆలయం వ్యవస్థాపికులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాధాకృష్ణ ప్రత్యేక అలంకరనాతో పాటు భక్తులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు, శనివారం తెల్లవారు జామున ఐదు గంటలకు సుప్రభాత సేవ, ఉత్తర ద్వార దర్శనం, ఏడు గంటలకు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు మూలవిరాట్ ఉత్సవ విగ్రహాలకు తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉదయాన్నే పుత్త దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు, ఎర్రగుడిపాడు గ్రామానికి చెందిన వారిచే ఏర్పాటు చేసిన కోలాటం ప్రజలకు ఆసక్తికరంగా తిలకించారు, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## అంగన్ వాడీల సేవలు ప్రశంసనీయం

**-సమ్మెకు మద్దతు తెలిపిన నర్రెడ్డి తులసి రెడ్డి..**

**కమలాపురం మేజర్ న్యూస్:**పిల్లలకు ఒక తల్లి, టీచర్ సహాయకురాలుగా బహుముఖ పాత్రలు పోషిస్తున్న అంగన్ వాడీల న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు ఏపీ సిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. శనివారం కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో అంగన్ వాడీల దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ బాల బాలికల్లో, గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం లోపం లేకుండా చేయాలన్న సంకల్పంతో 1975లో నాటి ప్రధాని ఇందిరమ్మ అంగన్ వాడీలను ప్రవేశపెట్టారన్నారు. వీరిగౌరవ వేతనం చాలా తక్కువగా ఉన్నందున కుటుంబాలను పోషించలేక దుర్భరదారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారన్నారు, కనీస వేతనం నెలకు 26,000 వేలు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యువిటీ ఇవ్వాలని న్యాయ సమ్మతమైన డిమాండ్ చేస్తున్నారన్నారు, ఈ డిమాండ్లను జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు, కొన్నిచోట్ల వాలింటర్లు, సచివాలయం సిబ్బంది చేత అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టించడం దుర్మార్గమైన చర్య అన్నారు, వీరి డిమాండ్లను పరిష్కరించకపోతే అంగన్ వాడీల కన్నీటి వరదల్లో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోతుంది అన్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్ వాడీల డిమాండ్లు అన్ని నెరవేరుస్తామని తులసి రెడ్డి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ బాధ్యులు నజీర్ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం శర్మ, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, నగర అధ్యక్షులు జిలాన్ భాష, రషీద్ ఖాన్, రామాంజనేయులు, లీలారాణి, అల్లా బకాస్, నరసింహ రెడ్డి, అమర్నాథరెడ్డి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## సుగవాసి బాల సుబ్రహ్మణ్యంతో భేటీ అయిన రాందాస్ చౌదరి

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని కమ్మవీధిలో జనసేన పార్టీ రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మరియు జనసేన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వీరమహిళలతో కలసి శనివారం తన స్వగృహంలో టీడీపీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యంకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన - టీడీపీ పార్టీలు కలసి పనిచేయడం ఆయనని వైకుంఠ ఏకాదశి రోజున కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అందరూ ఐకమత్యంగా మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిని,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గెలిపించుకొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, పెద్దఎత్తున జనసేన,టీడీపీ నాయకులు కార్యకర్తలు వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలను పకడ్బందీగా నిర్వహిద్దాం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను పకడ్బందీగా నిర్వహిద్దామని అన్నమయ్య జిల్లా డిపిఓ ఎం.ధనలక్ష్మి అధికారులను ఆదేశించారు.శనివారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాను ప్రసాద్,ఈవోపీఆర్డీ వెంకట సుబ్బయ్య, మండల విద్యాశాఖ అధికారులు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్ తదితరులతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ముఖ్యంగా నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి క్రీడలను పరివేక్షించాలన్నారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మైదానాల వద్ద అధికారులు ఉండాలన్నారు.వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం జిల్లా పరిషత్ క్రీడా మైదానాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి చేశారు. పట్టణంలోని కుమారపురం, గాంధీపురం,గజ్జలకుంట అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి గర్భిణీలు,బాలింతలకు టేక్ హోమ్ రేషన్ పౌష్టికాహారాన్ని మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ.సుజాతతో కలిసి అందజేశారు.గర్భిణీలు,బాలింతలు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎంలు,మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## సుగవాసి సుబ్రహ్మణ్యంని సన్మానించిన శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంటు మాజీ ఎంపీ పాలకొండరాయుడు కుమారుడు టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం శనివారం మదనపల్లికి విచ్చేసి జనసేన - టిడిపి నాయకులతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆయనను తన ఇంటికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు.వీరిరువురు కాసేపు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారన్నారు.టిడిపి -జనసేన శ్రేణులు సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.అనంతరం తాము చేపట్టిన ఇంటింటికి టిడిపి-జనసేన కార్యక్రమంపై సుబ్రహ్మణ్యంకి వివరించడం జరిగిందన్నారు. దీనిపై ఆయన ప్రశంసించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,జనసేన పార్టీ సీనియర్ నాయకులు హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రైతును మరిచిన ప్రభుత్వాలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దేశానికి వెన్నెముక రైతు రైతే రాజు అనే నానుడి కేవలం వినడానికి మాత్రమే బాగుంటుంది కానీ వాస్తవానికి భారతదేశంలో రైతు కష్టాలు వర్ణాతీతము. భారతదేశ వ్యవసాయ రంగము ప్రకృతి పై ఆధారపడి ఉంటుంది వస్తే అనావృష్టి లేదంటే అతివృష్టి కేవలం వర్షాధారంపై ఆధారపడిన చాలామంది రైతులు ఎదురు చూస్తూ ఉంటారు. ప్రఖ్యాతి ఆర్థిక శాస్త్రవేత్తలు భారత దేశ వ్యవసాయ రంగాన్ని జూదంతో పోల్చడం జరిగింది. ఎప్పుడు వర్షాలు వస్తాయో తెలియదు వచ్చిన రైతుల పండించిన పంటలను పూర్తిగా డామేజ్ చేసి రైతును ఇబ్బందులు పెడుతుంటాయి అందుకే భారతదేశంలో పుట్టిన రైతు అప్పుల్లో పుట్టి అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నాడు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతు పండించిన ధరకు గిట్టుబాటు ధర కల్పించి గిడ్డంగిసౌకర్యాలు అభివృద్ధి చేసి రైతుకు పంట వేసే సమయాలలో ప్రభుత్వాలు విరివిగా రుణ సదుపాయం కల్పించాలి.ముఖ్యంగా తన పండిన పండించిన పంటనుపని మార్కెటింగ్ చేసే సదుపాయం కూడా ఉంటే దాలారి వ్యవస్థ నుంచి రైతును కాపాడడం జరుగుతుంది .జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ రైతులను ఎంపిక చేసి మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చినట్లయితే రైతు వ్యవసాయంపై ఎక్కువ మక్కువ తారు కొత్త కొత్త అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ఎలా ఉపయోగించాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా వ్యవసాయదారులు కు అధికారులు అందుబాటులో ఉంటూ రసాయనక ఎరువలను క్రిమిసం మార్కమందులను ఏ టైంలో వాడాలి ఏ వ్యాధికి అవగాహన కల్పించాలి వ్యవసాయ రంగంలో హరిత విప్లవం వచ్చినప్పటికీ కూడా పూర్తిగా కొన్ని ప్రాంతాలలో ఫలితాలు రాకపోవడం అధికారుల యొక్క ప్రయత్నం లో పామేనని ప్రజల చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ రైతు దినోత్సవం రోజునైనా ప్రభుత్వాలు రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడతాయని రైతులు ఎదురుచూస్తున్నారు.

## రైతులు బాగుంటేనే... దేశం బాగుంటుంది

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రైతన్నలు బాగుంటేనే... దేశం బాగుంటుందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.మదనపల్లె మండలం,పోతబోలు పంచాయతీ దిగువ హరిజనవాడలో శనివారం అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జీకే వెంకటరమణ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులు నరసింహులు,రామ్మూర్తిలను పూలమాల,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా రాటకొండ మధుబాబు మాట్లాడుతూ పట్టెడు అన్నం పెట్టేది రైతేనని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని,దేశానికి వెన్నెముక రైతుని రైతు దినోత్సవం నాడు సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా ప్రజలు ఆధారపడిన రంగం వ్యవసాయ రంగమని,రైతు సుభిక్షంగా ఉన్నప్పుడు దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.వ్యవసాయం లో గిట్టుబాటు కాక రైతులు ఇతర రంగాల వైపు మొగ్గు చూపుతున్నారని,వ్యవసాయ రంగం రానురాను కుచించుకుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ప్రధానంగా కూలీల సమస్యను ఎదుర్కొంటున్నారని కావున వ్యవసాయ రంగానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని అనుసంధానం చేయాలని సూచించారు.రైతులకు గత ప్రభుత్వంలో ఇజ్రాయిల్ టెక్నాలజీ డ్రిప్ ఇరిగేషన్ 90 శాతం సబ్సిడీతో అందజేసే ప్రస్తుతం వాటికి తిలోదకాలు ఇచ్చారన్నారు.కావున రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా,గండికోట గణేష్,భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు.



## కాలనీల్లో పెట్రేగి పోతున్న కబ్జా రాయుళ్ళు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి నియోజకవర్గ పరిధిలో బండమీద కంపల్లిలో ఇందిరమ్మ కాలనీ ఇండ్లను దాదాపు 40 ఇండ్లను కబ్జా చేసిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మదనపల్లి పట్టణం, పట్టణానికి ఆనుకుని ఉన్న పంచాయతీలలో ఇందిరమ్మ కాలనీ ఇండ్లు అన్యాక్రాంతం అవుతున్నాయని, అనాతరైస్డ్ కట్టడాలు నిర్మాణం చేస్తున్నారని తీవ్రస్థాయిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కృష్ణప్ప మాట్లాడుతూ మండిపడ్డారు. ఈ కబ్జాలకు ప్రధాన కారణం రెవెన్యూ అధికారులని, వారి ప్రమేయంతోనే విలువైన ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని అన్నారు.మదనపల్లికి అనుకోనివున్న పంచాయతీలలో అనాతరైస్డ్ లెవుట్లు నిర్మించడానికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రియలేస్టేట్ వ్యాపారులను ప్రోస్తాహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారుల వల్లే ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందని, దీనివల్ల సొంత ఇల్లు కట్టుకునే వినియోగదారుడు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి భూకబ్జాదారులపైన,అనాత్తరైస్డ్ లేవుట్లు నిర్మిస్తున్నవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ నాయకులు జి చంద్రశేఖర్ ఉమా కుమారమ్మ అనసూయ రెడ్డి నాగరాజ్ నీలమ్మ వెంకటేష్ గోపాల్ స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ పాబ్జానుకు సమస్యలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:**



పూజ్య స్వామినీ శివ దర్శనానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పఠన పోటీలలో విజేతలకు శనివారం గోల్డెన్ పార్క్ నందు బహుమతులను మాతాజీ చేతుల మీదుగా ప్రధానం చేశారు. గత నవంబర్ లో జిల్లా స్థాయి, మండల స్థాయి, ప్రాథమిక పాఠశాల స్థాయి లలో భగవద్గీత పఠన పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు పల్లెటి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. భగవద్గీత నాలుగవ అధ్యాయము పఠనం చేసేందుకు సుమారు పదివేల పుస్తకాలను ప్రచురించి పంపిణీ చేశామన్నారు. ఈ పఠన పోటీలలో సుమారు పదివేల మంది పాల్గొన్నారు. మొత్తం అన్ని స్థాయిలలో సుమారు 230 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో 200, మండల స్థాయిలో 15, జిల్లాస్థాయిలో 15 మందికి బహుమతులు ప్రధానం చేశామన్నారు. జిల్లాస్థాయిలో సాత్విక్ రెడ్డి, పర్వేష్, అక్షయ, బాల సత్సంగం, విశాలాక్షి తదితరులు బహుమతులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సంవత్సరం మరో అధ్యాయంలో భగవద్గీత పట్టణ పోటీలు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయేశ్వరి పల్లేటి ప్రభాకర్ రెడ్డి, గీతాంజలి శివరామిరెడ్డి, రామ మునిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కళావతి మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ కానుక పంపిణీ



**పొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్** స్థానిక పట్టణం లోని 19వ వార్డు దస్తగిరి పేట లో ఉన్న సీఎస్ఐ- ఎస్పీజీ చర్చి 1 ప్రాంగణం లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతులమీదుగా క్రిస్మస్ కానుక పంపిణీ చేశారు. క్రిస్మస్ కానుకలను 19 వ వార్డు ఇన్చార్జి నీలాపురం చాంద్ బాషా ఏర్పాటు చేశారు . దాదాపు 200 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి 1300 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరు పండుగ వేడుకలకు దూరం కాకూడదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బాటలో ఆయన శిష్యుడుగా ఈ కార్యక్రమం చేపట్టానని 19 వ వార్డు ఇన్చార్జి నీలాపురం చాంద్బాషా తెలిపారు . దాదాపు 200 మంది పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఒక్కొక్కరికి 1300 రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు , ఇందుకు ఎమ్మెల్యే రాచముల్లుశివప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా చాంద్ భాషా ని అభినందించారు, అంతకు మునుపు ఎమ్మెల్యే పాస్టర్ చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిన్నర్ చైర్మన్ రెవ. అబ్రహం జె. ప్రేమ్ చంద్ సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఇందులో భాగంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనభాగ్యం కల్పించారు.శనివారం ఉదయం నుండె స్వామి వారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయం వద్దకు చేరుకోన్నారు.దీంతో భారీ క్యూలైన్లలో పరిసర వీధులు కిక్కిరిసాయి.భక్తుల తాకిడని పురస్కరించుకొని ఆలయం వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి రమణ పర్యవేక్షణలో ఆలయం నందు భక్తుల దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్లు,భారీ కేడ్లు,చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.దీంతో ఆలయ ప్రాంగణం మరియు పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రమణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



## స్ట్రెంత్‌లిఫ్టింగ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ -2023లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

**- రెండు వెండి పతకాలు కైవసం**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ కళాశాల నందు బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సాయినాథ్ నాయక్ 10వ ప్రపంచ స్ట్రెంత్‌లిఫ్టింగ్ ఇంక్లైన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ -2023లో ప్రతిభ కనబరిచి రెండు వెండి పతకాలు కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరిగే పోటీలలో ఈ విద్యార్థి పాల్గొని ప్రతిభ కనపరిచినట్లు రెండవ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## దుప్పట్లు పంపిణీ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చలితీవ్రత దృష్ట్యా యాచకులకు రగ్గులు పంపిణి కార్యక్రమాన్ని విశ్రాంత బ్యాంకు ఉద్యోగి వెంకట రమణ నిర్వహించడం జరిగింది.శనివారం స్థానిక ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.విశ్రాంత బ్యాంకు ఉద్యోగి వైశ్య బ్యాంక్ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కార్యనిర్వహణ అధికారి రమణ,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డెప్ప రావు,సందీప్ ట్రేడర్స్ సందీప్,ఎల్ఐసి చక్క రామ్మోహన్,యు.పి.మురళీకృష్ణ, ఇంజనీర్ నాగరాజులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథుల చేతులు మీదుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మరియు యాచకులకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నానన్నారు. భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య బ్యాంకు రమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

